మీరే చదువరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

PRGI REGD NO: TGTEL/25/A1385

# నేటి ఈవార్తలు

NETI EVARTHALU దినపత్రిక

www.evarthalu.com


మీరే విలేకరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

శనివారం SATURDAY 4-7-2026 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 12 PAGES:12 | వెల రూ.2.00 PRICE: 2.00 | సంపుటి: 2 Volume:2 | సంచిక: 5 Issue: 5

04 జూలై 2026 - శనివారం శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు జ్యేష్ఠ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - తె. 5:50 సూర్యాస్తమయం - సా. 6:50 తిథి చవితి మ. 12:37 వరకు తరువాత పంచమి సంస్కృత వారం స్థిర వాసరః నక్షత్రం ధనిష్ఠ మ. 1:32 వరకు తరువాత శతభిష యోగం ప్రీతి సా. 4:57 వరకు కరణం భాలవ మ. 12:37 వరకు కౌలవ రా. 1:07ం వరకు వర్జ్యం రా. 9:21 నుండి రా. 11:03 వరకు దుర్ముహూర్తం ఉ. 7:34 నుండి ఉ. 8:26 వరకు రాహుకాలం ఉ. 9:05 నుండి ఉ. 10:42 వరకు యమగండం మ. 1:58 నుండి మ. 3:35 వరకు గుళికాకాలం తె. 5:50 నుండి ఉ. 7:27 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:14 నుండి తె. 5:02 వరకు అమృత ఘడియలు లేదు అభిజిత్ ముహూర్తం ఉ. 11:54 నుండి మ. 12:46 వరకు గమనిక: "ం" అనగా మరుసటి రోజున

Circulated to Telangana
Published from Jagitial

# కేటీఆర్, హరీశ్ ఎవరు..?
# నా సవాల్ కేసీఆర్‌కే!




రాష్ట్ర అప్పులు, గురుకులాల వ్యవహారాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న సవాళ్ల పర్వంలోకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎంటర్ అయ్యారు. నేరుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టార్గెట్‌గా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని ఆగం చేసిన కేసీఆర్ బయటకు రావడం లేదని, ఈ వ్యవహారంలో మధ్యలో కేటీఆర్, హరీశ్ రావు ఎవరో చెప్పాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి.. అప్పుల వ్యవహారంలో పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ కే తాను సవాల్ విసురుతున్నానని స్పష్టం చేశారు.

- రూ.8.21 లక్షల కోట్ల అప్పుపై సమాధానం చెప్పాలి
- పదేళ్లు రాష్ట్రాన్ని ఆగం చేసి ఇప్పుడు దాక్కుంటావా?
- అబద్ధాలు, బుకాయింపులతో మోసం ఇంకెన్నాళ్లు
- సింగరేణి బొగ్గు మాయంపై విజిలెన్స్ విచారణకు ఆదేశం
- బీఆర్ఎస్ నేతల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి ఫైర్

హైదరాబాద్, జూలై 03: తమ హయాంలో చేసిన తప్పులను తక్కువ చేసి చూపించుకునేందుకే బీఆర్ఎస్ నేతలు నానా తంటాలు పడుతున్నారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. హరీశ్ రావు గతంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన విషయాన్ని పూర్తిగా మరిచిపోయి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ అబద్ధాల పునాదులపైనే పరిపాలన సాగించిందని, ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా అదే తరహాలో అవాస్తవాలను ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 నుంచి 2023 తరువాయి 2 వ పేజీలో...




# అప్పులు.. సవాళ్లు..!

- తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తున్న అప్పుల లెక్కలు
- రెండు రోజులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయ సవాళ్లు
- బీఆర్ఎస్ అప్పు 8.21 లక్షల కోట్లు: మంత్రి జూపల్లి
- కాగ్ ప్రకారమే మా అప్పు రూ.4.15 లక్షల కోట్లు: హరీశ్ రావు
- రాజీనామాకు సై అంటున్న మంత్రి జూపల్లి, మాజీ మంత్రి హరీశ్
- ఎవరి లెక్కలు వారివే.. బహిరంగ చర్చకు పరస్పర సవాళ్లు

హైదరాబాద్, జూలై 03 : తెలంగాణ రాష్ట్ర అప్పుల వ్యవహారం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల లెక్కలపై మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి హరీశ్ రావు మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తాము చెప్పిన లెక్కలు అబద్ధమైతే పదవులకు రాజీనామా చేస్తామంటూ ఇరు నేతలు బహిరంగ సవాళ్లు తరువాయి 2 వ పేజీలో..



# ఇన్‌స్టాగ్రామ్‌పై కేంద్రం తీవ్ర ఆగ్రహం..!

## మెటా సంస్థకు మరోసారి నోటీసులు!

చిన్నారులపై లైంగిక వేధింపులను ప్రోత్సహించేలా ఉన్న ప్రకటనలు, సైబర్ మోసాల ముప్పు దృష్ట్యా ప్రముఖ సోషల్ మీడియా వేదిక ఇన్‌స్టాగ్రామ్‌పై కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

న్యూఢిల్లీ, జులై 03: ఈ వివాదాస్పద ప్రకటనలపై తక్షణమే వివరణ ఇవ్వాలని మాతృసంస్థ 'మెటా'ను కేంద్రం ఆదేశించినట్లు తెలుస్తుండగా, కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదేశాల మేరకు అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల ఆందోళనల నేపథ్యంలో వాట్సప్ 'యూజర్‌నేమ్' ఫీచర్ రోల్‌అవుట్‌ను నిలిపివేయాలంటూ బుధ వారమే మెటాకు నోటీసులు ఇచ్చి న కేంద్రం, ఒకే వారంలో వరుసగా రెండోసారి ఇన్ స్టాగ్రామ్ వ్యవ హారంలో నూగట్టి హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. ఈ ప్లాట్ ఫామ్‌పై అసలు అటువంటి అభ్యంతరకర ప్రకటన లను ఎందుకు అనుమతించాల్సి వచ్చిందో క్షుణ్ణంగా వివరించాలని అధికారులు మెటా సంస్థను డిమాండ్ చేస్తున్నారు.




# ఎగుమతుల వృద్ధికి తెలంగాణ కట్టుబాటు..!

- న్యూఢిల్లీలో కేంద్ర వాణిజ్య మండలి సమావేశం
- ఎగుమతుల పెంపుపై కేంద్రంతో తెలంగాణ చర్చలు

**న్యూఢిల్లీ, జూలై 3**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అధ్యక్షతన న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో నిర్వహించిన వాణిజ్య మండలి సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర ఐటీ, తరువాయి 2 వ పేజీలో...



# 50 మంది యువతుల చదువు బాధ్యతను స్వీకరించిన కేటీఆర్..!



- ఎస్‌పార్సా-2026 వార్షిక సమావేశంలో కీలక ప్రకటన
- మహిళల విద్య, సాధికారతకు తనవంతు సహకారం
- 'టచ్ ఏ లైఫ్' సేవా కార్యక్రమాలను ప్రశంసించిన కేటీఆర్
- ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

**హైదరాబాద్, జూలై 3**

హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో నిర్వహించిన 'ఎస్‌పార్సా-2026' వార్షిక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్థికంగా తరువాయి 2 వ పేజీలో...



# మహాస్వామికి నివాళులర్పించిన శివకుమార్..!

- పుణ్యస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న కర్ణాటక ముఖ్యమంత్రి
- మహాస్వామి సేవలను కొనియాడిన శివకుమార్
- ఆదర్శాలను కొనసాగించాలని పిలుపు
- ప్రముఖ మఠాధిపతులు, రాజకీయ నేతల హాజరు

**బెంగళూరు, జూలై 3**

కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ కనకపురలోని శ్రీ దేవాలయ మఠంలో నిర్వహించిన ముమ్మడి నిర్వాణ తరువాయి 2 వ పేజీలో...

## బంగారం-వెండి ధరలు



బంగారం-వెండి ధరలు (హైదరాబాద్‌లో)

| | |
|---|---|
| (గ్రాము-24 క్యారెట్స్): | రూ.14,701 |
| వెండి (కిలో): | రూ.2,60,100 |
| ప్లాటినం (గ్రాము): | రూ.4,896 |

## విశ్వవాణి



థాయిలాండ్‌లోని చాలా సూపర్ మార్కెట్లు ప్లాస్టిక్‌ను నిషేధించాయి. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా అరటి ఆకులను సంచుల్లా వాడుతున్నాయి. తాజా పండ్లు, కూరగాయలకు అరటి ఆకులను కట్టి అమ్ముతున్నారు.



# ఎల్‌నినో ముప్పుతో అప్రమత్తం

- నీటిని పొదుపుతోపాటు, ప్రత్యామ్నాయ పంటలు వేయాలి
- సూర్యాపేట జిల్లా పర్యటనలో మంత్రి ఉత్తమ్ సూచనలు

హైదరాబాద్, జూలై 03: ఎల్‌నినో ప్రభావం పొంచి ఉన్నందున ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో శుక్రవారం విస్తృతంగా తరువాయి 2 వ పేజీలో...



# సీఎం విజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు

## డీఎంకే ఎమ్మెల్యే అరెస్ట్!

చెన్నై, జులై 03: తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్‌పై తీవ్ర అనుచిత వ్యాఖ్యలు చేసిన డీఎంకే ఎమ్మెల్యే అనితా ఆర్. రాధాకృష్ణన్‌ను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. గత జూన్ 20న తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం.కరుణానిధి జయంతి సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో తరువాయి 2 వ పేజీలో..



# ఉగ్రవాదమా..? సింధు జలాలా..?

- పాకిస్థాన్‌కు భారత్ దీటైన కౌంటర్!
- ఏకపక్ష సవరణలు సాధ్యం కావన్న విదేశాంగ శాఖ
- నీటి హక్కులకు భంగం కలిగిస్తే తీవ్ర పరిణామాలంటూ పాక్ మంత్రుల అక్కసు

న్యూఢిల్లీ, జులై 03: సింధు జలాల విషయంలో తమ వాటా తీసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ పాకిస్థాన్ మంత్రులు చేసిన హెచ్చరికలపై భారత విదేశాంగ తరువాయి 2 వ పేజీలో..

## రాశి ఫలాలు
4.7.2026

**మేషం :** ప్రారంభించిన పని పూర్తయ్యే వరకు పట్టుదల వదలకండి. ఆర్థికంగా, సామాజికంగా మంచి ఫలితాలు ఉంటాయి. సమాజంలో పేరుప్రతిష్టలు సంపాదిస్తారు. నమ్మించి మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్త వహించండి. ఈశ్వర సందర్శనం శుభప్రదం.

**వృషభం :** వ్యాపారంలో అనుకూల ఫలితాలు ఉన్నాయి. ఒక వ్యవహారంలో డబ్బు చేతికి అందుతుంది. కొత్త వస్తువులు కొంటారు. ఆస్తిని వృద్ధి చేసే క్రమంలో సఫలీకృతులు అవుతారు. తోటివారితో సంతోషంగా గడుపుతారు. ఉద్యోగంలో శ్రమ పెరగకుండా చూసుకుంటే కాలం అనుకూలంగా ముందుకు వెళుతుంది. సూర్య ధ్యానం శుభప్రదం.

**మిథునం :** అనుకూల ఫలితాలు ఉన్నాయి. ప్రారంభించిన పనిలో పురోగతి ఉంటుంది. కీలక వ్యవహారాల్లో అనుకూల ఫలితాలు ఉంటాయి. లాభదాయక ఫలితాలు ఉంటాయి. ఉత్సాహం తగ్గకుండా చూసుకోవాలి. శని ధ్యానశ్లోకం చదివితే మంచిది.

**కర్కాటకం :** మధ్యమ ఫలితాలు ఉంటాయి. మీ మీ రంగాలలో అనుభవజ్ఞుల సహకారంతో పనులను పూర్తి చేస్తారు. మీ బుద్ధిబలంతో తీసుకునే నిర్ణయాలు శక్తిని ఇస్తాయి. ఖర్చులు పెరగకుండా చూసుకోవాలి. నవగ్రహ ధ్యానం శుభప్రదం.

**సింహం :** శ్రమతో కూడిన ఫలితాలు ఉంటాయి. ఉద్యోగ,వ్యాపారాలలో ఎప్పటి పనులు అప్పుడే పూర్తి చేసుకోవడం ద్వారా లక్ష్యసిద్ధి ఉంటుంది. బంధుమిత్రుల సహకారం ఉంటుంది. ఆర్థికంగా బలపడతారు. విష్ణు సందర్శనం ఉత్తమం.

**కన్య :** దైవబలం ఉంది. ఉద్యోగ,వ్యాపారాల్లో ముందుచూపుతో వ్యవహరించాలి. స్థిరాస్తి కొనుగోలు వ్యవహారం లాభిస్తుంది. 'ధైర్యే సాహసే లక్ష్మి' అనే వాక్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగండి, మంచి లాభాలు ఉంటాయి. సూర్య ధ్యానం శుభప్రదం.

**తుల :** ఉద్యోగంలో పై అధికారులతో ఆచితూచి వ్యవహరించాలి. వ్యాపారంలో ఏ పని ప్రారంభించినా ఇట్టే పూర్తవుతుంది. మానసికంగా దృఢంగా ఉంటారు. ఆదాయానికి తగిన వ్యయం ఉంటుంది కాబట్టి పొదుపు సూత్రాన్ని పాటించాలి. సూర్య అష్టోత్తరం చదువుకోవడం శుభప్రదం.

**వృశ్చికం :** గ్రహబలం చాలా బాగుంది. ఉద్యోగంలో అనుకూల ఫలితాలు వస్తాయి. వ్యాపారంలో లాభదాయకంగా ఉంటుంది. ప్రారంభించిన పనిలో మంచి ఫలితాలను అందుకుంటారు. బుద్ధిబలం బాగా పనిచేస్తుంది. మనోధైర్యంతో తీసుకునే నిర్ణయాలు ఫలిస్తాయి. ఈశ్వర సందర్శనం ఉత్తమం.

**ధనుస్సు :** ఉద్యోగంలో మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. ముఖ్యమైన విషయాలకు సంబంధించి పెద్దలను కలుస్తారు, నిర్ణయం మీకు అనుకూలంగా వస్తుంది. ఆర్థిక విషయాలు శుభప్రదంగా ఉన్నాయి. విష్ణు ఆరాధన ద్వారా శుభఫలితాలు కలుగుతాయి.

**మకరం :** గురుబలం రక్షిస్తోంది. దైవానుగ్రహంతో పనులు పూర్తవుతాయి. స్వల్పప్రయత్నంతో ఉద్యోగంలో మంచి ఫలితాలను అందుకుంటారు. ఒక శుభవార్త మీ ఇంట్లో సంతోషాన్ని నింపుతుంది. శ్రీమహాలక్ష్మి సందర్శనం శుభప్రదం.

**కుంభం :** మిశ్రమ కాలం నడుస్తోంది. గ్రహబలం తక్కువగా ఉన్న సమయంలో ప్రయత్నం ఎక్కువగా ఉండాలి. శ్రమకు తగిన ప్రతిఫలం ఉంటుంది. కాలాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా ముందుకు సాగండి, సత్ఫలితాలు వస్తాయి. పట్టుదలతో వ్యవహరించి పనులను పూర్తిచేస్తారు. శ్రీరామ సందర్శనం మరింత మేలు చేస్తుంది.

**మీనం :** ఉద్యోగంలో ఉత్సాహంగా ముందుకు సాగితే మంచి ఫలితాలు వస్తాయి. ఆర్థికపరమైన విషయాల్లో ముందుచూపు అవసరం. ఒక సంఘటన మీ మనోబలాన్ని పెంచుతుంది. ఇష్టదైవారాధన శుభప్రదం.


# కేటీఆర్, హరీశ్ ఎవరు..? నా సవాల్ కేసీఆర్‌కే!

మొదటి పేజీ తరువాయి

వరకు ఎనిమిది లక్షల ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయల మేర అప్పులు చేసి రాష్ట్రంపై పెనుభారం వేశారని, కానీ కేవలం మూడు లక్షల కోట్లే అప్పు ఉందంటూ బుకాయిస్తూ ప్రజలను ఇంకెన్నాళ్లు మోసం చేస్తారని ఆయన నిలదీశారు. అప్పుల అంశంపై నిత్యం మాట్లాడితే రాష్ట్రం పరువు పోతుందనే ఉద్దేశ్యంతోనే తాము ఇప్పటివరకు కొంత సంయమనం పాటించామని ఆయన వెల్లడించారు.

**అసలు, వడ్డీలు కలిపి రూ.2.8 లక్షల కోట్లు**

గత ప్రభుత్వ అనాలోచిత విధానాలు, అప్పుల కుప్పలపై కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే శ్వేతపత్రం విడుదల చేసిందని డిప్యూటీ సీఎం గుర్తుచేశారు. బీఆర్ఎస్ తెచ్చిన అప్పులకు గానూ గడిచిన రెండున్నరేళ్ల కాలంలో తమ ప్రభుత్వం అసలు, వడ్డీలు కలిపి రూ. 2.8 లక్షల కోట్లు చెల్లించాల్సి వచ్చిందని వెల్లడించారు. పదిన్నర శాతం వడ్డీకి అడ్డగోలుగా తెచ్చిన అప్పులను తాము రీస్ట్రక్చర్ చేసి ఏడున్నర శాతానికి తగ్గించగలిగామని వివరించారు. దీనివల్ల ఏడాదికి కట్టాల్సిన వడ్డీ భారం ముప్పై నాలుగు వేల కోట్ల నుంచి పదకొండు



వేల కోట్లకు తగ్గిందని తెలిపారు. ఇంతటి ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో ప్రజా ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయడం లేదని స్పష్టం చేశారు. కేసీఆర్, హరీశ్ రావులకు భవిష్యత్ లేకపోవడంతోనే కేవలం తమ ఉనికిని చాటుకోవడానికే ఇప్పుడు హడావిడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

**సింగరేణిపై విజిలెన్స్ విచారణ**

సింగరేణి సంస్థను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. పదేళ్ల కాలంలో కనీసం ఒక్క కొత్త బ్లాక్ నైనా అందుబాటులోకి తెచ్చారా అని ప్రశ్నించారు. ఇన్నాళ్లూ కొత్త కోల్ బ్లాక్ లు రాకుండా అడ్డుకున్నదే బీఆర్ఎస్ నేతలని, ఇప్పుడు మళ్లీ సింగరేణి ప్రాంతాల్లో తిరుగుతూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో జరిగిన బొగ్గు మాయం వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా ఉందని, దీనిపై సింగరేణి విజిలెన్స్ డైరెక్టర్ కు పూర్తిస్థాయి విచారణ జరపాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన సంచలన ప్రకటన చేశారు. కొత్త కోల్ బ్లాక్ లను సాధించుకునేందుకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని, సింగరేణిని కాపాడుకుంటూనే కార్మికుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తామని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు.

## 50 మంది యువతుల చదువు బాధ్యతను స్వీకరించిన కేటీఆర్..!

(మొదటి పేజీ తరువాయి)

వెనుకబడిన 50 మంది యువతుల చదువు, సాధికారత బాధ్యతను వ్యక్తిగతంగా స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. తన 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేటీఆర్ తెలిపారు. అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం ప్రతి బాధ్యతాయుత పౌరుడి కర్తవ్యమని పేర్కొంటూ, విద్య ద్వారా మహిళల జీవితాల్లో మార్పు తీసుకు రావడమే తన లక్ష్యమన్నారు. 'టచ్ ఏ లైఫ్' అనే భావనతో పనిచేస్తున్న ఎస్‌పార్శా సంస్థ మహిళల విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనలో విశేష సేవలు అందిస్తోందని కేటీఆర్ కొనియాడారు. వేలాది కుటుంబాల జీవితాల్లో ఈ సంస్థ సానుకూల మార్పు తీసుకొస్తోం దని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్ర మాలకు ప్రభుత్వ స్థాయిలో పూర్తి సహకారం అందించేలా కృషి చేస్తానని కేటీఆర్ తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికా రత సమాజాభివృద్ధికి ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటి అక్కినేని అమల గౌరవ అతిథిగా పాల్గొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం సేవా సంస్థలు చేస్తున్న కృషిని పలువురు వక్తలు అభినందించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన మార్గమని, సేవా కార్యక్రమాల్లో మరింత మంది భాగస్వాములు కావాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

## సీఎం విజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

రాధాకృష్ణన్ మాట్లాడుతూ.. విజయ్ చిత్ర పరిశ్రమ నుండి రాజకీయాల్లోకి రావడంపై వ్యంగ్యంగా మాట్లాడటంతో పాటు ఓ నటి ప్రస్తావనను తీసుకువస్తూ తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం సదరు ఎమ్మెల్యే దాఖలు చేసిన అభ్యర్థనను మద్రాస్ హైకోర్టు తోసిపుచ్చిన వెనువెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఆయనను అరెస్ట్ చేశారు. కాగా, ఈ అరెస్టును డీఎంకే ఎంపీ కనిమొళి తీవ్రంగా ఖండించారు; విజయ్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కేలా అణచివేత చర్యలకు పాల్పడుతోందని ఆమె ఆరోపించారు.

## ఎగుమతుల వృద్ధికి తెలంగాణ కట్టుబాటు..!

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. దేశ ఎగుమతుల వృద్ధి, పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా దేశ ఎగుమతుల వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. రవాణా, సరకు రవాణా వ్యవస్థలను మెరుగుపరచడం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ప్రయోజనాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. జిల్లాలను ఎగుమతుల కేంద్రాలుగా అభివృద్ధి చేయడం, డిజిటల్ సాంకేతికతను వినియోగించి వాణిజ్యాన్ని మరింత సులభతరం చేయడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారత ఉత్పత్తుల పోటీతత్వాన్ని పెంచడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ పారిశ్రామిక రంగాన్ని మరింత బలోపేతం చేసి దేశ ఎగుమతుల వృద్ధికి రాష్ట్రం తనవంతు సహకారం అందిస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. నవకల్పనలకు ప్రోత్సాహం,



ఆధునిక పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన ద్వారా తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పారిశ్రామికాభివృద్ధితో పాటు ఎగుమతుల విస్తరణకు అవసరమైన విధానాలు, మౌలిక సదుపాయాలపై కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కొనసాగిస్తామని తెలిపారు. తెలంగాణను అంతర్జాతీయ వాణిజ్యంలో మరింత పోటీతత్వ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ముప్పుతో అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి

పర్యటించిన ఆయన వాతావరణ పరిస్థితులపై రైతులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయం పండుగలా మారిందని, రికార్డు స్థాయిలో దిగుబడులు సాధించడంతో పాటు భారీగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఏడు రకాల సన్న వరిధాన్యాలకు బోనస్ కూడా కొనసాగుతోందని స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వాడుకుంటూ, తక్కువ నీటితో పండే, ఎండలను తట్టుకునే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు బలహీనపడటంతో ఈ ఏడాది జూన్ నెలలో సాధారణం కంటే 40 శాతం వర్షపాతం తక్కువగా నమోదైందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలోనూ 22 శాతం లోటు వర్షపాతం కారణంగా విత్తనాలు వేయడం ఆలస్యమైందని, మహారాష్ట్రలో వర్షాల్లేక గోదావరి జలాల రాక కూడా నెమ్మదించిందని వివరించారు. ఈ క్రమంలో రిజర్వాయర్లలో ఉన్న నీటిని ముందుగా తాగునీటి అవసరాలకు, ఆ తర్వాతే సాగునీటికి వినియోగించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. వర్షపాతం తక్కువగా ఉన్నప్పుడు సమర్థవంతమైన నీటి నిర్వహణే కీలకమని, జలాశయాల్లో నీటి నిల్వలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని స్పష్టం చేశారు. సరైన ప్రణాళిక, రైతుల సహకారంతో ఎల్‌నినో సవాళ్లను అధిగమించి వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని రైతులకు మంత్రి భరోసా ఇచ్చారు.

## సింధు జలాలా..?

మొదటి పేజీ తరువాయి

మంత్రిత్వ శాఖ అత్యంత కఠినంగా స్పందించింది. దాయాది దేశం సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎగదోయడం, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహించడం పూర్తిగా మానుకొనే వరకు సింధు జలాల నిలిపివేత కొనసాగుతుందని భారత్ తేల్చి చెప్పింది. ఉగ్రవాదం విషయంలో తమ వైఖరిలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేస్తూ.. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం చట్టబద్ధమైన నిబంధనలకు కట్టుబడి ఉంటుందని గుర్తుచేసింది. దానిని ఏకపక్షంగా నిలిపివేయడం గానీ, సవరించడం గానీ పాక్‌కు సాధ్యం కాదని భారత విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జయస్వాల్ గట్టి చురకలు అంటించారు. పాకిస్థాన్ ఇప్పటికైనా భారతదేశానికి వ్యతిరేకంగా సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడాన్ని విడనాడాలని ఆయన సూచించారు. అంతకుముందు, సింధు జలాల నియంత్రణకు భారత్ ప్రయత్నిస్తోందని, పాకిస్థాన్‌లోకి చుక్క నీరు కూడా ప్రవహించకుండా పొరుగు దేశ ప్రధాని (నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ) అడ్డుకుంటున్నారని పాక్ మంత్రి ముసాదిక్ మాలిక్ తీవ్ర ఆరోపణలు చేశారు.

## మహాస్వామికి నివాళులర్పించిన శివకుమార్..!

(మొదటి పేజీ తరువాయి)

మహాస్వామి పుణ్యస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాస్వామి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. సమాజ సేవకు అంకితమైన మహాస్వామి జీవితం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సుమారు 700 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీమఠానికి పీఠాధిపతిగా ముమ్మడి నిర్వాణ మహాస్వామి విశేష సేవలు అందించారని తెలిపారు. అన్నదానం, విద్యాదానం, జ్ఞానదానం ద్వారా వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూస్తూ మఠ సేవలను చివరి వ్యక్తికి చేరవేయడంలో మహాస్వామి చూపిన నిబద్ధత చిరస్మరణీయమని అన్నారు. భౌతికంగా ఆయన దూరమైనప్పటికీ, ఆయన బోధనలు, ఆదర్శాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మహాస్వామి ఆశీస్సులతో ఆయన చూపిన మార్గంలో నడుస్తూ మఠ గౌరవాన్ని మరింత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శివకుమార్ పిలుపునిచ్చారు. సన్మార్గంలో నడిచే సమాజమే అభివృద్ధి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు.

## అప్పులు.. సవాళ్లు..!

మొదటి పేజీ తరువాయి

విసురుకుంటున్నారు. పూటకో సవాల్, రోజుకో వేదికతో ఇరు పార్టీల మధ్య పొలిటికల్ హీట్ తారాస్థాయికి చేరింది.

**బీఆర్ఎస్ అప్పు రూ.8.21 లక్షల కోట్లు: మంత్రి జూపల్లి**

గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం, గ్యారంటీడ్, నాన్-గ్యారంటీడ్ లోన్లతో కలిపి మొత్తం రూ. 8.21 లక్షల కోట్ల అప్పు చేసిందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. తాను చెప్పిన లెక్కలకు కట్టుబడి ఉన్నానని, అబద్ధమైతే తన ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. అప్పుల లెక్కలపై చర్చకు తాను వెనుకడుగు వేసేది లేదని, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వద్ద కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుల కోసం ఎదురుచూశానని జూపల్లి స్పష్టం చేశారు.

కాళేశ్వరం, మిషన్ భగీరథ ద్వారా కార్పొరేషన్ల పేరుతో తెచ్చిన అప్పులను ప్రజలు కట్టాలా? అని ఆయన నిలదీశారు. తాను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా హరీశ్ రావు తప్పించుకుంటున్నారని, అసత్యాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని మంత్రి జూపల్లి విమర్శించారు. తన లెక్కలు తప్పని రుజువైతే రాజీనామాకు సిద్ధమని, ఒకవేళ తాను చెప్పిందే నిజమైతే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని ప్రతిపక్ష పార్టీ నేతలకు ఆయన సవాల్ విసిరారు. మరోవైపు మంత్రి జూపల్లి సవాళ్లపై మాజీ మంత్రి హరీశ్ రావు అంతే ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం రూ. 4.15 లక్షల కోట్లు మాత్రమేనని, కాగ్ రిపోర్టు కూడా ఇదే చెబుతోందని స్పష్టం చేశారు. ఆధారాలతో సహా వాట్సాప్ లో పంపుతున్నానని, చదువుకోవాలని జూపల్లికి చురకలంటించారు. అప్పులపై చర్చకు రమ్మని చెప్పి జూపల్లి రోజుకో అడ్రస్ చెబుతున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. మొన్న తెలంగాణ భవన్, నిన్న గన్ పార్క్, నేడు ప్రెస్ క్లబ్ అంటూ తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు. గన్ పార్క్ వద్దకు వస్తే పోలీసులతో అరెస్ట్ చేయించారని హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండున్నరేళ్లలో జూన్ 30, 2026 నాటికి ఆర్బీఐ లెక్కల ప్రకారం రూ. 1,86,067 కోట్లు అప్పు చేస్తే, జూపల్లి మాత్రం తన లేఖలో రూ. 1,77,058 కోట్లు అని తప్పుడు లెక్కలు రాశారని హరీశ్ ధ్వజమెత్తారు. తప్పుడు లెక్కలు చెప్పినందుకు చీము నెత్తురు ఉంటే జూపల్లే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అప్పుల గురించి ఒక లెక్క చెబుతుంటే, మంత్రి జూపల్లి మరో లెక్క చెబుతున్నారని, గోబెల్స్ ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

## వేదాద్రి--కంచల ఎత్తిపోతల పథకం

# పునరుద్ధరణ పనులు ప్రారంభం

**పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు .. సుమారు 17 వేల ఎకరాల ఆయకట్టుకు లభించనున్న సాగునీరు**






జగ్గయ్యపేట, జూలై 03: గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పూర్తిగా మరుగున పడిన వేదాద్రి--కంచల ఎత్తిపోతల పథకానికి కూటమి ప్రభుత్వంలో పూర్వవైభవం రానుంది. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని ప్రత్యేక చొరవతో, ఆయన సొంత ఎంపీ నిధులు రూ.33 లక్షలతో చేపట్టనున్న మోటార్ పంపుల పునరుద్ధరణ పనులకు శుక్రవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ కేశినేని చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ నిధులతో ఇక్కడ నిరుపయోగంగా మారిన 3వ నంబర్ పంపును తక్షణమే అందుబాటులోకి తీసుకురానున్నారు. గత ఐదేళ్లలో పాలకులు పట్టించుకోకపోవడంతో నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం రాగానే సీఎం చంద్రబాబు మరియు అధికారులతో పలుమార్లు చర్చించి ఈ కార్యాచరణను అమల్లోకి తెచ్చామని ఎంపీ చిన్ని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ పథకం ద్వారా జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల పరిధిలోని సుమారు 17 వేల ఎకరాలకు పైగా ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందుతుందని, ఇది రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని నేతలు పేర్కొన్నారు. గత 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలోనూ ఈ లిఫ్ట్ స్కీం నిర్వహణ కోసం రూ.5.36 కోట్లు ఖర్చు చేసి నీరందించిన విషయాన్ని గుర్తుచేశారు. రాబోయే 2027 ఖరీఫ్ సీజన్ నాటికి వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయి పునరుద్ధరణ పనులను ముగించాలనే లక్ష్యంతో పనులు శరవేగంగా చేపడతామని స్పష్టం చేశారు. ఈ స్కీం గురించి మాట్లాడుకుంటే దివంగత నేత దేవినేని వెంకటరమణ, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుల కృషి ముందుగా గుర్తొస్తుందని ఎంపీ తెలిపారు. అలాగే, ఈ పథకం శాశ్వత పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

రాష్ట్రంలోని లిఫ్ట్ ఇరిగేషన్ (ఎత్తిపోతల) వ్యవస్థలన్నింటికీ పూర్వ వైభవం తీసుకొచ్చి లక్షలాది రైతులకు శాశ్వత సాగునీటి భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ చిన్ని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులతో పాటు జగ్గయ్యపేట, నందిగామ పరిధిలో త్వరలోనే అనేక పరిశ్రమలు రానున్నాయని, నందిగామలో ఆయుష్ హాస్పిటల్‌కు సైతం త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే పోలంపల్లి ప్రాజెక్టు పనులను కూడా వేగంగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ చైర్మన్ కోట వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, వేదాద్రి కంచెల ఎత్తిపోతల పథకం చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, ఇరిగేషన్ సలహాదారులు వెంకటేశ్వరరావు, ఐడీసీ ఎండీ తిరుమలరావు మరియు వివిధ నీటి సంఘాల నాయకులు, కూటమి కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మీరిచ్చే ప్రతి పైసా.. ప్రజాస్వామ్య పరిరక్షణకే!

ఉన్నది ఉన్నట్లు చెప్పే తత్వం..
ఎవరికీ కొమ్ముకాయని పథం..
ప్రజా సమస్యలపై యుద్ధం..
ప్రజా హితమే మా శపథం..
ప్రజాపోరులో మేము సంసిద్ధం..
ఇదే నేటి 'ఈవార్తలు' నైజం!

అక్షరమే అస్త్రంగా, ప్రభుత్వాన్ని సరైన దారిలో నడిపించే శస్త్రంగా, వార్తలను నిక్కచ్చిగా అందిస్తూ సాగుతున్న అలుపెరుగని ప్రయాణం మాది. పాలకుల తప్పులను ఎండగడుతూ, వ్యవస్థలను గాడిలో పెట్టే శక్తిమంతమైన శస్త్రం నేటి 'ఈవార్తలు'. ఎవరికీ తలొగ్గని కలం, న్యాయం కోసం గొంతెత్తే గళం.. మన పత్రిక. నిష్పక్షపాత జర్నలిజం మనుగడ సాగించాలంటే అది ప్రజాబలంతోనే సాధ్యం. మీరు అందించే ప్రతి పైసా ఆర్థిక దన్ను మాత్రమే కాదు, అక్రమాలపై మేము ఎక్కుపెట్టే అస్త్రానికి పదును. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటానికి, నిజాలను నిర్భయంగా చాటిచెప్పడానికి మాతో చేయి కలపండి. సత్యాన్వేషణలో భాగస్వాములుకండి.. ప్రజాస్వామ్య పరిరక్షణలో తోడుగా నిలవండి.

- శ్రావణ్ కుమార్ బొమ్మకంటి, ఎడిటర్

సందేహాలకు 94404 55811 నంబర్‌ను సంప్రదించవచ్చు.


## రాజధాని పనులపై మంత్రి నారాయణ సమీక్ష

**రైతుల ఎల్పీఎస్ ప్లాట్లు, మౌలిక వసతులపై దృష్టిలి**

**టెండర్లు వేగవంతం చేయాలని ఆదేశాలులి**



అమరావతి, జూలై, 03: రాజధాని అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు, అదనపు కమిషనర్లు, ఏడీసీఎల్ ఎండీ లక్ష్మీ పార్థసారథి, ఇంజినీర్లు హాజరయ్యారు. ప్రాజెక్టుల వారీగా పనుల పురోగతిని సమీక్షించిన మంత్రి, వర్షాకాలంలో కూడా పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతున్నాయని ఇంజినీర్లు వివరించారు. ఇప్పటికే పరిపాలన అనుమతులు పొందిన ప్రాజెక్టులకు వెంటనే టెండర్లు పిలవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమావేశంలో రైతుల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారం, ఎల్పీఎస్ ప్లాట్ల అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన పనుల పురోగతిపైనా చర్చించారు. అలాగే అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలని మంత్రి సూచించారు. కాగా, శనివారం మంత్రి నారాయణ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు ఏలూరు మున్సిపల్ కార్యాలయం పరిధిలోని కార్పొరేషన్ అధికారులతో, ఉదయం 11.30 గంటలకు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు కాకినాడలో తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశం కానున్నారు.

## అర్చకులను వేధిస్తే వైసీపీ ఉద్యమం

**దుర్గగుడి ఏఈఓపై చర్యలు తీసుకోవాలిలి**

**మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్‌లి**

విజయవాడ, జూలై 03: విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో అర్చకులు, వేద పండితుల పట్ల కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. దుర్గగుడి ఏఈఓ చంద్రశేఖర్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే అర్చక సమాజానికి అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. శుక్రవారం ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, బ్రాహ్మణులు, అర్చక స్వాములను కించపరిచేలా వ్యవహరించిన ఏఈఓపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. గతంలో క్షీరాభిషేకం సందర్భంగా కూడా అర్చకులకు నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. హిందూ ధర్మాన్ని, సంస్కృతిని పరిరక్షించే వేద పండితులు, అర్చక స్వాముల పట్ల ప్రభుత్వం, ఆలయ అధికారులు గౌరవం చూపడం లేదని ఆయన విమర్శించారు. ఆలయంలో వరుసగా వివాదాస్పద ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ప్రశ్నించారు. తరతరాలుగా అమ్మవారి సేవలో నిమగ్నమైన అర్చకులను అవమానించడం సరికాదని, సనాతన ధర్మం, పూజా విధానాలను కించపరిచేలా వ్యవహరిస్తున్న అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. హిందూ మనోభావాలతో ఎవరూ ఆడుకోవద్దని హెచ్చరించారు. ఈ ఘటనపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోకపోతే అర్చక సమాజానికి అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆలయాల పవిత్రత దెబ్బతింటోందని కూడా మల్లాది విష్ణు ఆందోళన వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక కేంద్రాలు రాజకీయ వేదికలుగా మారుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఆలయ పాలక మండలి చైర్మన్ తనయుడు ఉద్యోగుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం, అనంతరం జరిగిన పరిణామాలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయని అన్నారు. ఆలయ పాలన ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సాగుతోందా, లేక కొందరి ఆధిపత్యంలో నడుస్తోందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని, ఈ అంశాలపై అధికారుల వైఖరిపై ప్రజల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయని మల్లాది విష్ణు పేర్కొన్నారు.

## 20 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయాల్సిందే!

**నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లొద్దు**

**సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ**

**ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని నిలదీత**



హైదరాబాద్, జూలై 03: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20 వేల పోలీసు ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎంకు ఆయన ఒక బహిరంగ లేఖ రాశారు. నియామకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ యువతకు తీవ్ర అన్యాయం చేస్తోందని, పోలీస్ ఉద్యోగాల అభ్యర్థుల కష్టాలను గాలికొదిలేసిందని ఆయన ఆ లేఖలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్నదే తెలంగాణ ఉద్యమ నినాదమని, కానీ నేడు ఆ నియామకాల విషయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 17 వేల పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వమే స్వయంగా ప్రకటించినా, ఇప్పటిదాకా వాటిని భర్తీ చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. వేలాది పోలీస్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు పలుమార్లు చెప్పిన మాటలు నీటిమూటలేనా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు యువతకు యూత్ డిక్లరేషన్ పేరిట ఆశలు కల్పించిన కాంగ్రెస్.. తీరా అధికారంలోకి వచ్చాక దారుణంగా మోసం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా నిరుద్యోగులకు ఒరిగిందేమీ లేదన్నారు. ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి యువతను నమ్మించి గొంతు కోశారని దుయ్యబట్టారు. ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 17 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. తమ బీఆర్ఎస్ హయాంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఎలాంటి హామీ ఇవ్వకపోయినా ఏకంగా 47 వేల పోలీసు ఉద్యోగాలను భర్తీ చేశామని ఆయన గుర్తుచేశారు. పదేళ్ల పాలనలో 2,32,000 ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి, 1,60,000కు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న తీరుపై యువత తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతోందని కేటీఆర్ హెచ్చరించారు. ఇకనైనా మభ్యపెట్టే మాటలు కట్టిపెట్టి, ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆయన ఆ బహిరంగ లేఖలో సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.



## ఆశా వర్కర్లకు బీఎల్ఓ విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి

**డీఎంహెచ్ఓకు ఆశా వర్కర్స్ యూనియన్ వినతి**

నరసరావుపేట, జూలై 03: ఆశా వర్కర్లపై అదనపు భారం మోపే బీఎల్ఓ విధుల నుంచి వెంటనే మినహాయింపు కల్పించాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షురాలు డి.శివకుమారి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె యూనియన్ నాయకులతో కలిసి పల్నాడు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (ఐవీసూ)కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అత్తులూరు, ఏనుగుపాలెం, వినుకొండ, రాజుపాలెం, నకరికల్లు, దుర్గి, ముప్పాళ్ల, చిలకలూరిపేట, కొచ్చర్ల తదితర పీహెచ్‌సీల పరిధిలోని ఆశా వర్కర్లకు బీఎల్ఓ విధులు కేటాయించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ ఆరోగ్య సేవలు, గర్భిణుల పర్యవేక్షణ, వ్యాధి నివారణ వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించే ఆశాలకు, ఒకేసారి రెండు పనులు కేటాయించడం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, తద్వారా ఆరోగ్య సేవలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. కాబట్టి జిల్లా స్థాయిలో స్పందించి వారిని ఈ విధుల నుండి మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం. రత్నకుమారి, ధనలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఉపాధ్యక్షులు షేక్.సిలార్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## కోట చిన్నయ్య 37 ఏళ్ల సేవలకు ఘన సన్మానం

నరసరావుపేట, జూలై 03: మెడికల్ అండ్ హెల్త్ శాఖలో 37 ఏళ్లపాటు సుదీర్ఘ సేవలందించి జూన్ 30న పదవీ విరమణ చేసిన కోట చిన్నయ్య దంపతులకు శుక్రవారం నరసరావుపేట ఐఎంఏ (×హీూ) భవనంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చిన్నయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్య వ్యవస్థలో ఫీల్డ్ స్థాయిలో చిన్నయ్య అంకితభావంతో, నిజాయితీతో అందించిన సేవలు నేటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.

## మైనర్ కుమార్తెపై అత్యాచారం

**తండ్రికి యావజ్జీవ శిక్ష విధించిన పోక్సో కోర్టు**

నరసరావుపేట, జూలై 03: పల్నాడు జిల్లా కారంపూడి మండలంలో మైనర్ కుమార్తెపై గత రెండేళ్లుగా లైంగిక దాడికి పాల్పడుతూ, బెదిరింపులకు గురిచేసిన కన్నతండ్రికి గుంటూరు పోక్సో (గూజూూ) ప్రత్యేక న్యాయస్థానం యావజ్జీవ ఖైదు విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. 2023లో బాలిక కడుపునొప్పితో ఆసుపత్రికి వెళ్లగా ఆమె మూడు నెలల గర్భవతిగా తేలడంతో ఈ దారుణం వెలుగులోకి రాగా, కారంపూడి పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కె.వి. సుభాషిణి దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు గురజాల డీఎస్పీ ఎం. మహేశ్వరరావు పర్యవేక్షణలో కారంపూడి సీఐ పి. శరత్‌బాబు, ఏఎస్సై శ్రీనివాసరావు కోర్టులో కీలక సాక్ష్యాలను ప్రవేశపెట్టారు. ప్రభుత్వ న్యాయవాది టి. దుర్గాప్రసాద్ వాదనలతో నేరం రుజువు కావడంతో, న్యాయమూర్తి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.10 వేల జరిమానా, ఐపీసీ 506 కింద మరో ఏడాది సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు; కాగా నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి: ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

క్రోసూరు, జూలై 03: మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని, ప్రజల నుండి వచ్చిన పలు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా దర్బార్ వేదికగా అందిన ప్రతి అర్జీని అధికారులు నిర్ణీత గడువులోగా వెంటనే పరిష్కరించాలని, తద్వారా పాలనా యంత్రాంగంపై ప్రజలకు నమ్మకం కలిగించాలని ఆదేశించారు. ప్రజలకు సుపరిపాలన, సమన్యాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రస్తుతం 'వాట్సాప్ గవర్నెన్స్' ద్వారా ఇంటి వద్ద నుంచే దరఖాస్తు చేసుకునే పారదర్శక సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆలోచనల ప్రకారం సేవలలో నాణ్యత, సమయపాలన కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, అత్యవసర సమస్యలపై వేదిక నుంచే అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కార ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బిఎన్ఐ జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని

విజయవాడ, జూలై 03: బిఎన్ఐ సంస్థ పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సహకారంతో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా భారీ జాబ్ మేళా పోస్టర్‌ను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని గురునానక్ కాలనీలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ.. జూలై 12న మొగల్రాజపురంలోని సిద్ధార్థ కాలేజీలో ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళాలో దాదాపు 100కు పైగా ప్రముఖ కంపెనీలు నేరుగా పాల్గొని అభ్యర్థులను రిక్రూట్ చేసుకోవడం శుభపరిణామన్నారు. యువత అంతా తమ విద్యార్హతలను బట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జై హెచ్ దేశాయ్, కో-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశాల్ హెచ్ దేశాయ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాస్ సీపాన, జిల్లా సీఆర్ఓ కిరణ్ బొబ్బిలి, జాబ్ మేళా చైర్మన్ మేఘనా ఆచంట, సెక్రటరీ భరత్ సూరపనేని తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం: ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

ఈపూరు, జూలై 03: రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ఏటా రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నామని నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఈపూరు మండలం బొమ్మరాజుపల్లిలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్‌పామ్ సాగు అవగాహన సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. వరి పంటతో పోలిస్తే ఆయిల్‌పామ్ సాగుకు 25 శాతం తక్కువ నీరు, తక్కువ ఎరువులు సరిపోతాయని, దీనివల్ల నేల సారం దెబ్బతినకుండా పర్యావరణం కూడా పరిరక్షించబడుతుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేపట్టే రైతులకు తొలి నాలుగేళ్ల పాటు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, పంట దిగుబడి వచ్చిన తర్వాత కొనుగోలు కోసం కంపెనీలతో ముందస్తు బై-బ్యాక్ ఒప్పందాలు కూడా ఉన్నాయని వివరించారు. ఈ సాగులో ఆదర్శంగా నిలిచిన బొమ్మరాజుపల్లి రైతులను అభినందిస్తూ, మరింత మంది రైతులు ఈ లాభదాయకమైన పంట వైపు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హామీ**

నరసరావుపేట, జూలై 03: టూ వీలర్ మెకానిక్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హామీ ఇచ్చారు. నరసరావుపేట గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆంధ్రప్రదేశ్ టూ వీలర్ వర్కర్స్ అండ్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నరసరావుపేట అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మెకానిక్‌లకు ప్రభుత్వ గుర్తింపు కార్డుల జారీ, ప్రత్యేక కార్పొరేషన్ మరియు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు, ప్రమాద బీమా, వడ్డీలేని రుణాలు, వృద్ధాప్య పింఛన్లతో పాటు నరసరావుపేటలో సంఘ భవన నిర్మాణానికి 500 గజాల స్థలం కేటాయించాలని ప్రతినిధులు ఎమ్మెల్యేను కోరారు. వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దాయనేని ధర్మారావు, ప్రధాన కార్యదర్శి గండబోయిన రామకృష్ణ, నరసరావుపేట అధ్యక్షుడు షేక్ బాజీ వలి తదితరులు పాల్గొన్నారు.

## పువ్వుల సూరిబాబు-రాజేశ్వరి దంపతుల విగ్రహావిష్కరణ

**పాల్గొన్న ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు**

విజయవాడ, జూలై 03: విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రియ కళాక్షేత్రం ఆవరణలో ప్రముఖ నాటక, సినీ కళాకారులు పువ్వుల సూరిబాబు--రాజేశ్వరి దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు విగ్రహాలను ఆవిష్కరించి, మహానుభావుల సేవలను స్మరిస్తూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎస్వీఆర్ వంటి ఎందరో మహానటులను అందించిన ఆంధ్రప్రదేశ్ నేలపై పువ్వుల సూరిబాబు దంపతులు నాటక, సినీ రంగాలకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు ప్రభుత్వం విగ్రహాల ఏర్పాటుకు అనుమతించడం కళాకారుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న గౌరవానికి నిదర్శనమని, వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం పువ్వుల సూరిబాబు మనవడు పువ్వుల నాగహరి ప్రసాద్ మాట్లాడుతూ.. తమ కుటుంబ చిరకాల కోరికను నెరవేర్చినందుకు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు గారికి, ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళారంగ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పువ్వుల కుటుంబ సభ్యులు మరియు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు

**మీడియా,కమ్యూనికేషన్ నోడల్ అధికారులతో భేటీ**

**తెలంగాణ సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారుల హాజరు**

న్యూఢిల్లీ,జూలై3(ఆర్ఎన్ఎ): భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన ఒకరోజు మీడియా / కమ్యూనికేషన్ నోడల్ అధికారుల జాతీయ సదస్సులో తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖకు చెందిన జిల్లా పౌర సంబంధాల అధికారులు, మీడియా నోడల్ అధికారులు, సోషల్ మీడియా నోడల్ అధికారులు పాల్గొన్నారు. దేశంలోని 15 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 240 మంది జిల్లా పౌర సంబంధాల అధికారులు హాజరైన ఈ సదస్సులో ఎన్నికల నిర్వహణలో కమ్యూనికేషన్ పాత్ర, మీడియా నిర్వహణ, ఎన్నికల చట్టాలు, డిజిటల్ సాంకేతికత వినియోగం, తప్పుడు ప్రచారాల నియంత్రణ, సోషల్ మీడియా సవాళ్లు, ఎన్నికల సమాచారాన్ని ప్రజలకు వేగంగా చేరవేసే విధానాలపై ఎన్నికల సంఘం అధికారులు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక, పారదర్శక ఎన్నికల నిర్వహణలో మీడియా, ప్రజా సంబంధాల అధికారుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసే అధికారిక సమాచారాన్ని ప్రజలకు వేగంగా చేరవేయడంతో పాటు తప్పుడు ప్రచారం, అపోహలు, దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాల్సిన బాధ్యత కమ్యూనికేషన్ అధికారులపై ఉందని పేర్కొన్నారు. ÷-రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ ప్రక్రియ ప్రాధాన్యాన్ని వివరిస్తూ, పౌరసత్వ చట్టం-1955 నిబంధనలకు అనుగుణంగా అర్హులైన భారతీయ పౌరుల పేర్లు మాత్రమే ఓటరు జాబితాలో ఉండేలా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అపోహలు తొలగించి వాస్తవాలను చేరవేయడంలో మీడియా, ప్రజా సంబంధాల అధికారుల పాత్ర అత్యంత ముఖ్యమని చెప్పారు. సదస్సులో ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, ఫారం-17సీ, ఆర్టికల్-324 కింద ఎన్నికల సంఘానికి ఉన్న అధికారాలు, ఎన్నికల ప్రచార నిబంధనలు, పెయిడ్ న్యూస్ నియంత్రణ, సోషల్ మీడియా, కృత్రిమ మేధ వల్ల ఎదురవుతున్న సవాళ్లు, వాటిని ఎదుర్కొనే వ్యూహాలపై ఎన్నికల సంఘం సీనియర్ అధికారులు ప్రత్యేక ప్రజెంటేషన్లు ఇచ్చారు. అలాగే, ఎన్నికల సంఘం రూపొందించిన సమగ్ర డిజిటల్ వేదిక ద్వారా ఓటరు నమోదు, ఓటరు వివరాల సవరణ, పోలింగ్ కేంద్రాల సమాచారం, అభ్యర్థుల అఫిడవిట్లు, ఎన్నికల ఫలితాలు తదితర సేవలను ఒకే వేదికపై ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన విధానాన్ని వివరించారు. ప్రతి స్మార్ట్‌ఫోన్ వినియోగదారుడు వినియోగించేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. సదస్సులో ఎన్నికల కమ్యూనికేషన్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించే విధానాలు, మీడియాతో సమన్వయం, సోషల్ మీడియా వినియోగం, ప్రజల్లో ఎన్నికలపై అవగాహన పెంపు, తప్పుడు ప్రచారాన్ని వేగంగా ఖండించే వ్యూహాలపై విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు. తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారుల కార్యాలయం నుంచి అదనపు ప్రధాన ఎన్నికల అధికారి ఎన్. శంకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రసన్నరాజ్, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ సంయుక్త సంచాలకులు యు. వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనరేట్ పౌర సంబంధాల అధికారులు ఎం. కిరణ్మయి, ఏ. వనజతో పాటు మీనాక్షి, ఇందిర, అనిల్, విశ్వేశ్ తదితర జిల్లా ప్రజా సంబంధాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం: ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట, జూలై 03: ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావేదిక' కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజల నుంచి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, పింఛన్లు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ తదితర అంశాలపై ప్రజల నుండి మొత్తం 23 ఫిర్యాదులు అందాయి. ఎమ్మెల్యే ప్రతి ఫిర్యాదుదారుడితో స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు; అత్యవసర సమస్యలపై వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం

**సురక్షితంగా బయటపడిన స్కూల్ విద్యార్థులు**

నరసరావుపేట, జూలై 03: ఒక ప్రైవేట్ పాఠశాల బస్సు ఇంజిన్ కంపార్ట్మెంట్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన ఘటనలో డ్రైవర్ కోటి సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. మంటలను గమనించిన వెంటనే ఆయన బస్సును నిలిపివేసి, అందులోని విద్యార్థులందరినీ సురక్షితంగా కిందకు దించడమే కాకుండా, బస్సులోని అగ్నిమాపక పరికరాల

# రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణం

**ఈ జూలై నెలలో 10 ప్యాకేజీల పనులు ప్రారంభం.. నల్లగొండ-మహబూబ్ నగర్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలి**

- వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మూడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు
- 6న కరీంనగర్ జిల్లా హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన
- హై కోర్టు భవనం,ఉస్మానియా ఆసుపత్రి డిసెంబర్ కల్లా పూర్తి కావాలి
- టిమ్స్,నిమ్స్,వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పూర్తి చేయండి
- ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్ ,కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్,జూలై3 :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో 'న భూతో న భవిష్యతి' రీతిలో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణానికి సంకల్పించామని,అందులో భాగంగా జూన్ 28న నల్లగొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర హ్యామ్ రోడ్ల పనుల పైలాన్ ఆవిష్కరణ చేసుకుని,పనులు ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో ఏ మూలన చూసిన నాణ్యమైన ఆర్ అండ్ బి డబుల్ రోడ్లు వినియోగంలోకి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. 'మంచి రోడ్డు – ప్రగతికి సూచిక' అని తాను బలంగా విశ్వసిస్తానని, దీంతో పల్లె పట్టణాలకు కనెక్టివిటీ పెరిగి,గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే స్థానికంగానే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు పనుల పురోగతిపై డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి లోని విభాగాల వారీగా పనుల పురోగతిపై కూలంకషంగా చర్చించిన మంత్రి,చేపట్టిన కీలక పనులు ఏ దశల్లో ఉన్నాయో అధికారులను ఆరా తీశారు. మొదటి ఫేజ్ లో సుమారు 13వేల కోట్లతో 6092 కి.మీ రోడ్ల పనులు 34 ప్యాకేజీల్లో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనుండగా..ఈ జూలై నెలలోనే 10 ప్యాకేజీల పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్యాకేజ్-2లో సుమారు 155 కోట్ల అంచనా వ్యయంతో 42కి.మీ పొడవుగల నల్లగొండ-మహబూబ్ నగర్ డబుల్ రోడ్డు పనులు ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో పనుల్లో వేగం పెంచాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు ఆశించిన స్థాయిలో లేవని,అయినా.. వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మూడు షిఫ్టుల్లో రోడ్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణం కోసం నిష్ణాతులై, నిరంతరం ఫీల్డ్ లో ఉండే ఇంజనీర్లను ఎంపిక చేసి,ప్యాకేజీల వారిగా పనుల బాధ్యతలు అప్పజెప్పాలని,పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయించడం చీఫ్ ఇంజనీర్ల బాధ్యతేనని మంత్రి స్పష్టం చేశారు. ఈనెల 6న కరీంనగర్ జిల్లాలో చేపట్టే హ్యామ్, రోడ్ల పనులకు ఆ జిల్లా మంత్రులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అందుకు సంబంధిత ఏర్పాట్లు చూడాలని సి.ఈ లు బి.వి రావు,వసంత్ నాయక్ లను మంత్రి ప్రత్యేకంగా ఆదేశించారు. ÷ుాజేంద్ర నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హై కోర్టు భవనం,జడ్జిల నివాస సముదాయ భవనాల నిర్మాణాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని,నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 16 శాతం పనులు పూర్తయ్యాయని సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి, నర్సింగ్ రావు వివరించగా....మూడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు జరగాలని,అందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి, నిర్మాణ సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని మంత్రి వారిని ఆదేశించారు. అక్కడ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న ఇంజనీర్ల సంఖ్యను పెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్ నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అట్లాగే ఉస్మానియా జనరల్ ఆసుపత్రి పనుల్లో ఇంకా వేగం పెరగాలని,ఇది కూడా డిసెంబర్ 2027 వరకు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. సనత్ నగర్ టిమ్స్ ప్రారంభానికి సిద్ధం అయిందని,అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్, నిమ్స్ విస్తరణ,వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేసి అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్ ఉండి,మనసుపెట్టి పనిచేసే కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలనీ మంత్రి సూచించారు. ఈ వారం నుండే నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో ఆకస్మిక సైట్ విజిట్స్ చేస్తానని..పనుల పురోగతిలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తన దృష్టికి వస్తే, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని,కఠిన చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు. బాసర,భద్రాచలం ఆలయ నిర్మాణ పనుల పురోగతి,గోదావరి పుష్కరాల కోసం ఆర్ అండ్ బి ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు..సంబంధిత ఆయా శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకొని పని చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఈఎన్సి జయ భారతి,అన్ని విభాగాల సి.ఈ లు.. బి.వి రావు,రాజేశ్వర్ రెడ్డి,ధర్మారెడ్డి, వసంత్ నాయక్,వనజ,రాజేందర్,నర్సింగ్ రావు పలువురు ఆర్ అండ్ బి ఇంజనీర్లు పాల్గొన్నారు.




# వెంటవెంటనే రైతుభరోసా నిధుల విడుదల

**నాలుగు రోజుల్లో రూ.6,590.37 కోట్ల జమ**

హైదరాబాద్,జూలై3 : రైతు భరోసా పథకం అమలులో తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. కేవలం నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.6,590.37 కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసి రికార్డు సృష్టించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. నేడు నాలుగో విడతలో 4 నుంచి 5 ఎకరాల భూమి ఉన్న రైతులకు రూ.1,188 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ఈ విడతలో 4.41 లక్షల మంది రైతులు లబ్ధి పొందినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటివరకు మొత్తం 65.76 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా సాయం జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన అర్హులైన రైతులకు కూడా దశలవారీగా నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని మంత్రి తెలిపారు.

# బిఆర్ఎస్ హయాం అప్పులపై తప్పుడు ప్రచారం

**తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న రుణాలు రూ.4.17 లక్షల కోట్లే.. మంత్రి జూపల్లి కీష్ణారావుకు హరీష్ రావు లేఖ**



హైదరాబాద్,జూలై3 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు... ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్బీఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు వెల్లడించారు. హరీశ్‌రావు లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హామీతో తీసుకున్న రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లేనని అసెంబ్లీలో వివరించినట్లు తెలిపారు. ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటించానని గుర్తు చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రూ.1,77,058 కోట్ల అప్పు చేసినట్లు మంత్రి జూపల్లి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 2026 జూన్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.1,86,067 కోట్లుగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. మరోవైపు, 2026 మార్చి 18న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రభుత్వం చేసిన ఎఫ్ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ తమ లెక్కలను మార్చడం లేదని, కాంగ్రెస్ మాత్రం సందర్భానుసారంగా అప్పుల అంకెలను మారుస్తోందని విమర్శించారు. తమ అంచనాల ప్రకారం వివిధ మార్గాల ద్వారా ప్రస్తుత ప్రభుత్వం సుమారు రూ.4.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ అంశానికి సంబంధించిన అసెంబ్లీ వీడియోలు, ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు, ఆర్బీఐ అధికారిక గణాంకాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరిన హరీశ్‌రావు, ఇకనైనా అప్పుల అంశంలో తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారులతో విస్తృత సంప్రదింపులు

**6న భేటీకి ఓయూ జెఎసి విద్యార్థి నాయకులకు ఆహ్వానం**


హైదరాబాద్,జూలై3(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారి సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫార్సులు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఈ నెల 6వ తేదీ నుంచి ఉద్యమకారులతో విస్తృత స్థాయి సంప్రదింపుల కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. 6న జరిగే తొలి సమావేశంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి జేఏసీ నాయకులతో కమిటీ సమావేశం కానుంది. ఈ సమావేశానికి ఆనాడు ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన విద్యార్థి నాయకుడిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం. మీరు పాల్గొని, ఉద్యమకారుల సంక్షేమం కొరకు తీసుకోవాల్సిన విధానాలపై మీ సూచనలను ఇవ్వగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు కె. కేశవరావు,పొన్నం ప్రభాకర్, ఎమ్. కోదండరామ్,అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డిలు ఒక ప్రకటనలో కోరారు. సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్మారకంలో ఉదయం 10 గంటలకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

## వీబీజీ రామ్ జీ ప్రారంభించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

క్రోసూరు, జూలై 03: క్రోసూరులో వికసిత్ భారత్ విబి-జీరామ్ జీ పథకాన్ని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా గ్రామాల రూపురేఖలు మారడమే కాకుండా, 125 రోజుల పని దినాలు లభిస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.

## స్వాధీనం చేసుకున్న విమానం వేలం

**దేశంలో తొలిసారిగా ఇడి సంచలన నిర్ణయం**



హైదరాబాద్,జూలై3 : దేశంలోనే తొలిసారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ స్వాధీనం చేసుకున్న ఓ విమానాన్ని ఈ-వేలం ద్వారా విక్రయించింది. హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్ 800 విమానాన్ని విక్రయించేందుకు ఈ నెల 1న ఎంఎస్‌టీసీ ద్వారా ఆక్షన్ నిర్వహించగా.. రూ.3 కోట్లకు అమ్ముడుపోవడం విశేషం. హాకర్ 800 విమానం అనేది అంతకుముందు ఫాల్కన్ పోంజీ కేసు ప్రధాన నిందితుడు అమర్‌దీప్ కుమార్‌కు చెందినది. అయితే అమర్‌దీప్ నకిలీ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో రూ.792 కోట్ల మోసానికి పాల్పడినట్టు ఈడీ తేల్చింది. దర్యాప్తులో భాగంగా ఈ విమానాన్ని గత మార్చి 7న ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత.. చట్టపరమైన ప్రక్రియ ద్వారా, పీఎంఎల్ఏ అడ్జుడికేటింగ్ అథారిటీ అనుమతితో దీనిని ఈ-వేలంలో రూ.3 కోట్లకు విక్రయించారు. ఈ సొమ్మును బాధిత పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించనున్నారు. కాగా.. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్ట్ అవ్వగా, దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఈడీ తెలిపింది. అయితే.. ఈడీ స్వాధీనం చేసుకున్న విమానాన్ని పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో విక్రయించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఆస్తుల విక్రయ ప్రక్రియలో పారదర్శకత, పోటీ వాతావరణం కల్పించడం సహా ప్రభుత్వ ఆదాయాన్ని మరింత పెంచే దిశగా ఈ విధానం ఉపయుక్తమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

## ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం: బొండా ఉమా

**సెంట్రల్ నియోజకవర్గంలో రూ.550 కోట్లతో అభివృద్ధి పనులు**

విజయవాడ, జూలై 03: సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఆచరణలో చూపిస్తున్నామని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని 63వ డివిజన్ రాజీవ్ నగర్ ప్రాంతంలో రూ.60 లక్షల వ్యయంతో ఆరు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 24 నెలల్లో రైల్వే ఓవర్ బ్రిడ్జి, తాగునీటి ప్రాజెక్టుతో పాటు ఇతర కార్యక్రమాల ద్వారా సుమారు రూ.550 కోట్ల విలువైన పనులను నియోజకవర్గంలో చేపట్టినట్లు వెల్లడించారు.

## అనుపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఆయుర్వేద ఆరోగ్య శిబిరం

పల్నాడు జిల్లా, జూలై 03: రాజుపాలెం మండలం అనుపాలెం ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేద ఆరోగ్య అవగాహన, ఉచిత వైద్య శిబిరం, యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ ఎం. శేఖర్ రాజు ఆదేశాల మేరకు, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కోటనెమలిపురి, గణపవరం ఆయుర్వేద ఆసుపత్రుల్లో లభించే ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కాంచన సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేయడంతో పాటు యోగా ఉపాధ్యాయుడు వెంకటరమణ ఆధ్వర్యంలో యోగా సాధన చేయించారు.

## ఓటర్ల సవరణ ప్రక్రియను కచ్చితత్వంతో పూర్తి చేయాలి: కలెక్టర్ కృతిక శుక్లా

నర్సరావుపేట, జూలై 03: ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్ఓలు (దీూా) కచ్చితంగా ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయాలని, ఆ ఫారాలను భద్రంగా ఉంచుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. శుక్రవారం ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ సమీక్షలో ఆమె మాట్లాడుతూ.. ఓటర్ల మ్యాపింగ్ శాతాన్ని పెంచడంతో పాటు ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ వద్ద 2025 ఓటరు జాబితా తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా, పూర్తి నాణ్యతతో ముగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ అప్పులు అక్షరాలా రూ. 8,21,651 కోట్లు


## అనేక సంస్థలకు వేలకోట్ల బకాయిలు పెట్టిన ఘనులు.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు

**నాటి అప్పులు, తప్పులపై కెసిఆర్ స్పందించాలి**

**హరీష్ రావు అబద్దాలను కట్టిపెడితే మంచిది**

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ వార్నింగ్**

హైదరాబాద్,జూలై3(ఆర్ఎన్ఎ):గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేసిన భారీ అప్పులు, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రస్తుతం లేనిపోని అబద్దాలను ప్రచారం చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన తప్పులను తక్కువ చేసి చూపించేందుకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రయత్నిస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. మంత్రిగా పనిచేసిన విషయాన్ని మరిచిపోయి హరీశ్ మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టమైన లెక్కలను బయటపెట్టిన ఆయన.. గత పాలకులు రాష్ట్రంపై సుమారు రూ. 8,21,651 కోట్ల అప్పులు , బకాయిల భారాన్ని మిగిల్చారని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం ఎంతో శ్రమతో క్రమబద్ధీకరిస్తోందని వెల్లడించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల్లోని పిల్లలకు నాణ్యమైన భోజనం, బట్టలు , కనీస సౌకర్యాలను కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తమ ప్రభుత్వం వచ్చాకే విద్యా సంస్థల్లోని వసతులను మెరుగుపరిచి సంక్షేమానికి పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను డిప్యూటీ సీఎం తీవ్రంగా ఖండించారు. బొగ్గు గనుల కేటాయింపులు, ఉత్పత్తికి సంబంధించి గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించి సంస్థను నష్టాల్లోకి నెట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిని కాపాడుకోవడానికి అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని వివరించారు. సింగరేణిలో జరిగిన గత ప్రభుత్వ కాలపు అక్రమ వ్యవహారాలపై తాము విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో, బయటా అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించిన ఆయన, దమ్ముంటే తమతో నేరుగా బహిరంగ చర్చకు రావాలంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు



రూ. 8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. మంత్రిగా పనిచేశానని మర్చిపోయి మరీ హరీశ్ మాట్లాడుతున్నారని.. అనేక అంశాలపై అబద్దాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలన్నారు. బీఆర్ఎస్ నేతల అబద్దాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాల పునాదులపై పదేళ్లు పరిపాలించారని.. బీఆర్ఎస్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు అనేక విషయాలపై అబద్దాలు చెబుతున్నారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకురావాలి. బీఆర్ఎస్ నేతలు చెప్పే అవాస్తవాలు ప్రజల్లోకి వెళ్లకూడదు. సోషల్ మీడియా వ్యవస్థల ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అబద్దాల పునాదులపై పదేళ్లపాటు పరిపాలన చేశారు. బీఆర్ఎస్ నేతలు కావాలనే ప్రభుత్వంపై పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ పార్టీ హయాంలో చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నాం. 2014 నుంచి 2023 వరకు అప్పులు చేసి రాష్ట్రంపై పెనుభారం వేసింది నిజం కాదా? వివిధ మార్గాల ద్వారా మీరు చేసిన అప్పు రూ. 8.21లక్షల కోట్లు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారు?అప్పుల అంశంపై నిత్యం మాట్లాడితే రాష్ట్రం పరువు పోతుందని తగ్గాం. మేం వచ్చాక రూ. 2.08లక్షల కోట్లు చెల్లించాం. 10 శాతం వడ్డీకి కూడా మీరు అప్పులు తెచ్చారు. కట్టాల్సిన వడ్డీని రూ. 34 వేల కోట్ల నుంచి రూ. 11వేల కోట్లకు తగ్గించాం. బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. సింగరేణిపై ప్రతిరోజూ అబద్దాలు చెబుతున్నారు' అని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

---

## సవాళ్లు విసరడం..
# పారిపోవడం అలవాటే

**రేంవత్, మంత్రుల తీరే ఇందుకు నిదర్శనం**

**మాజీమంత్రి వేముల ప్రశాతంత్ రెడ్డి విమర్శలు**

హైదరాబాద్,జూలై 3(ఆర్ఎన్ఎ): ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసరడం, పారిపోవడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. మంత్రులు కూడా అదేతరహాలో ఉన్నారని మండిపడ్డారు. ఇందుకు తాజాగా మంత్రులు వ్యవహరించిన తీరే నిదర్శనమని అన్నారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరి తోక ముడిచిన కాంగ్రెస్ మంత్రుల డొల్లతనం బయట పడిందని , మంత్రులు పోలీసులను అడ్డంపెట్టుకొని పారిపోయారని ఆరోపించారు. గతంలో సవాల్ చేసిన రేవంత్ రెడ్డి ప్రెస్‌క్లబ్‌ను కల్లు కాంపౌండ్‌తో పోల్చి పారిపోగా , కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మూడు నెలల్లోనే మల్కాజీగిరి ఎంపీగా పోటీ చేశారని ఎద్దేవా చేశారు. ఉద్యమం జరిగినప్పుడు గుర్తుకు రాని గన్‌పార్క్ కాంగ్రెస్ మంత్రులకు ఇప్పుడు గుర్తొచ్చిందా ? అంటు ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రులు అహంకారంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వద్ద సమాధానం లేనప్పుడే ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేస్తారని మండిపడ్డారు. ఏదేని సమస్యపై రేవంత్ రెడ్డి డిఫెన్స్ లో పడగానే బండి సంజయ్ తెరపైకి వస్తాడని, బండి సంజయ్ డిఫెన్స్ లో పడగానే ముఖ్యమంత్రి తెరపైకి వస్తాడని విమర్శించారు. అమృత్ టెండర్ లో ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి కుంభకోణంపై కేంద్రానికి లేఖ రాస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదని వేముల ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణం జరిగిందని కేంద్రానికి లేఖ రాస్తే ఇంతవరకు చర్యలే లేవని అన్నారు. కేటీఆర్ హరీష్ రావు సెగకు మంత్రులు ఒక్కొక్కరు బయటకు వస్తున్నారని, ఇక ముందు ఇలాంటివి చాలా జరుగుతాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలతో సింగరేణిలో బొగ్గు మాయం పై మంత్రి భట్టి విజిలెన్స్ విచారణకు ఆదేశించారని వెల్లడించారు. అప్పులపై, గురుకులాల్లో జరిగిన అవినీతిపై చర్చకు స్వయంగా సవాల్ విసిరిన కాంగ్రెస్ మంత్రులు, చర్చకు హాజరు కాకుండా వెనక్కి పారిపోవడం వారి పిరికితనానికి నిదర్శనం అన్నారు. చర్చ కోసం తెలంగాణ భవన్‌కు చేరుకున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, ఘన్ పార్క్‌కు బయలుదేరిన మాజీ మంత్రి హరీష్ రావును, అలాగే ఇతర ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్‌లను వందలాది మంది పోలీసులతో అడ్డుకోవడం, నిర్బంధించడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని అన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, కక్షసాధింపు పాలనకు పరాకాష్ట అన్నారు. అప్పులపై నిజంగా చర్చించే ధైర్యం ఉంటే పూర్తి స్థాయిలో అసెంబ్లీలో చర్చ నిర్వహించాలి. చర్చ కు కేసీఆర్ అవసరం లేదు. ఎంతమంది మంత్రులు వచ్చినా కేటీఆర్, హరీష్ రావు లెక్కలతో సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. చర్చకు రమ్మని సవాల్ విసిరి, చర్చకు వచ్చిన ప్రతిపక్ష నాయకులను పోలీసులతో అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ మంత్రులు భయపడి పారిపోయారనే విషయం స్పష్టమైంది.సవాల్ విసరడం, చివరకు తోక ముడవడం కాంగ్రెస్ మంత్రులకు అలవాటుగా మారింది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సతీమణిని అఘామేఘాల మీద ప్రాధాన్యత లేని శాఖలకు బదిలీ చేయడం ప్రభుత్వం ఎంత భయపడుతోందో వెల్లడిస్తోంది. ఇవన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమేనని అన్నారు. తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పిన మంత్రి జూపల్లి కృష్ణారావు భవన్ కి రాకుండా ఘన్ పార్క్ కి రమ్మంటే అక్కడికి కుడా వద్దకు వెళ్లేందుకు బయలుదేరిన కేటీఆర్‌ను కూడా పోలీసులతో అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని బయటపెడుతోంది. బిఆర్ఎస్ నాయకులు పై అక్రమ కేసులు, అరెస్టులు, నిర్బంధాలతో భయపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఎన్ని నిర్బంధాలు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఆపేది లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పూర్తిగా విఫలమయ్యారు. రాష్ట్ర సమస్యలను పరిష్కరించడంలో చేతులెత్తేసి, రాజకీయ కక్షసాధింపులకే పరిమితమయ్యారు. కాంగ్రెస్ మంత్రులు ప్రజా పాలనను గాలికి వదిలేసి అవినీతిలో మునిగిపోయారని వేముల విమర్శలు గుప్పించారు.

## రండి అప్పులు సంగతి తేలుస్తా

**అబద్దాలతో ప్రజలను మభ్య పెట్టలేరు**

**మరోమారు హరీష్ రావుకు జూపల్లి సవాల్**

హైదరాబాద్,జూలై3(ఆర్ఎన్ఎ): తెలంగాణ అప్పులపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చకు మరోమారు సిద్ధమయ్యారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని.. సాయంత్రం 5 గంటలకు వస్తానని బీఆర్ఎస్ నేతలకు మరోసారి సవాల్ విసిరారు. 'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి. నా లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తా. మీ లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తారా? బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? కేసీఆర్ రాకపోతే జూపల్లి చెప్తున్న లెక్కలు తప్పని మీడియాతో చెప్పమనండి. ఖబడ్దార్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్.. పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల పౌరుషమా చూసుకుందాం' అంటూ ఛాలెంజ్ చేశారు. 'నేనెక్కడికీ పారిపోలేదు. పారిపోయే లక్షణం నాకు లేదు. నా మాటకు కట్టుబడి ఉన్నాను. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్‌లాగా కేటీఆర్, హరీశ్ వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర అప్పు రూ. 3,17,015 కోట్ల అని ఒకసారి, రూ. 3,85,045 కోట్లు అని మరోసారి అసెంబ్లీలో కేటీఆర్ అన్నారు. రాష్ట్ర అప్పు రూ. 4, 26,499 కోట్లు అని ఒకసారి.. రూ. 4,17, 496 కోట్లు అని మరోసారి హరీశ్ అసెంబ్లీలో అన్నారు. కేసీఆర్ దిగిపోయే సరికి రూ. 8,21, 651 కోట్ల అప్పు ఉంది.

---

# ఉగ్రవాదాన్ని ఎగదోయడం మానుకోండి

## సింధుజలాలపై పాక్ ప్రేలాపనలపై భారత్ మండిపాటు



న్యూఢిల్లీ,జూలై3 : సింధు జలాల్లో తమ వాటా తీసుకొంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ పాక్ మంత్రి ముసాదిక్ మాలిక్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. దాయాది దేశం ఉగ్రవాదాన్ని ఎగదోయడం, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహించడం మానుకొనే వరకు సింధు జలాల నిలిపివేత కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఉగ్రవాదం విషయంలో తమ వైఖరిలో ఎటువంటి మార్పు లేదని తేల్చి చెప్పింది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం చట్టబద్ధమైన నిబంధనలు కట్టుబడి ఉంటుందని తెలిపింది. దానిని ఏకపక్షంగా నిలిపివేయడం గానీ.. సవరించడం గానీ సాధ్యం కాదని పాక్‌కు చురకలు అంటించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడాన్ని పాక్ విడనాడాలని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జయస్వాల్ సూచించారు. సింధు జలాల నియంత్రణకు భారత్ యత్నిస్తోందని.. పాక్‌లోకి చుక్క నీరు కూడా ప్రవహించకుండా పొరుగు దేశ ప్రధాని అడ్డుకుంటున్నారని ఇటీవల పాక్ మంత్రి ముసాదిక్ ఆరోపించారు. తమ నీటి హక్కులకు ముప్పు వాటిల్లితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మరో మంత్రి అట్టావుల్లా తరార్ మాట్లాడుతూ.. నీటి అంశం తమ దేశ జాతీయ భద్రతలో కీలక భాగమని పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందం చట్టబద్ధంగా అమల్లోనే ఉందని, దాన్నెవరూ రద్దు చేయలేరంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. ఈ క్రమంలోనే విదేశాంగ శాఖ దీటుగా స్పందించింది. అఫ్గానిస్థాన్ పై పాకిస్థాన్ సైనిక దాడులను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. అఫ్గాన్ సార్వభౌమత్వానికి భారత్ మద్దతు కొనసాగిస్తుందని రణధీర్ జయస్వాల్ పునరుద్ఘాటించారు. మానవతా సాయం, అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా ఆ దేశంతో సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఇటీవల వెనెజువెలాలో అనుమానాస్పద స్థితిలో భారత నావికుడు రాకేశ్ చౌహాన్ మృతిచెందిన ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. మృతదేహంలో అవయవాలు మాయం కావడం గురించి అక్కడి అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపింది.

---



# ప్రెస్‌క్లబ్‌కు చేరుకున్న జూపల్లి

**సవాల్‌పై కట్టుబడి ఉన్నందునే వచ్చానని వెల్లడి**

**అబద్దాల లేఖలతో ప్రచారం చేస్తున్న హరీష్**

**బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి**

హైదరాబాద్,జూలై3(ఆర్ఎన్ఎ): తెలంగాణ అప్పులపై సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని ప్రకటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు సాయంత్రం ప్రెస్‌క్లబ్‌కు వచ్చారు. శుక్రవారం ఉదయం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌కు ఆయన సవాల్ విసిరారు. సాయంత్రం 5 గంటలకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు వస్తానని చెప్పారు. ఈ మేరకు మంత్రి జూపల్లి శుక్రవారం సాయంత్రం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు చేరుకున్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. సవాల్‌పై కట్టుబడి ఉన్నందునే ప్రెస్‌క్లబ్‌కు వచ్చానన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు. తాను వెనుకడుగు వేసి పారిపోయే వ్యక్తిని కానన్నారు.. 'కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు 4 పేజీల చొప్పున లేఖలు రాశా. ముగ్గురికీ వాట్సాప్‌లోనూ ఆధారాలతో లేఖలు పంపించా. రూ. 4.17 లక్షల కోట్ల అప్పు అంటూ హరీశ్ రిటర్న్ లేఖ పంపారు. రూ. 8.21 లక్షల కోట్ల అప్పు అని లేఖలో చెప్పా. పారిపోవడం మా ఇంటావంటా లేదు. ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. లేఖలో తాను ప్రస్తావించినవి అబద్దాలని నిరూపించ గలరా అని మంత్రి ప్రశ్నించారు. తాను చెప్పినవి అబద్దాలైతే రాజీనామాకు సిద్ధం అంటూ పునరుద్ఘాటించారు. హరీశ్‌రావు సొల్లు పురాణం చెబుతున్నారు. నా ప్రశ్నలకు సమాధానం దాటవేస్తున్నారు. నేను అడిగింది ఏంటి? హరీశ్ చెప్పిందేంటి అని నిలదీసారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ కోసం 3 కుర్చీలు వేశాం. హరీశ్‌రావు రాసిన లేఖలో ఏమీ లేదు. ఇప్పటికైనా విలువలతో బతకండి' అని అన్నారు. కాగా, చర్చకు రావాలని పిలిచి పోలీసులతో అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు.

---

# మంత్రి కొండా సురేఖతో పిసిసిఎఫ్ వినయ్ కుమార్ భేటీ

**అటవీ సంపద పరిరక్షణ, పచ్చదనంపై కార్యాచరణ ను అమలు చేయాలని నూతన పిసిసిఎఫ్ కు దిశానిర్దేశర**

**మాజీ పిసిసిఎఫ్ సువర్ణను చీరతో సత్కరించిన మంత్రి**



హైదరాబాద్,జూలై3 :రాష్ట్ర అటవీదళాల నూతన ప్రధాన సంరక్షణాధికారి (పిసిసిఎఫ్)గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కుమార్ శుక్రవారం అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖను జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అటవీ సంపద పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపు, జీవ వైవిధ్య సంరక్షణ, సామాజిక అటవీ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడం, ప్రభుత్వ లక్ష్యాలు, అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, తదితర అంశాలపై వీరిరువురు సమగ్రంగా చర్చించారు. అటవీ సంపదను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సురేఖ పిసిసిఎఫ్ కు సూచించారు. అటవీ శాఖ కార్యక్రమాల అమలులో సాంకేతికత వినియోగం, అటవీ రక్షణ చర్యల బలోపేతం, పచ్చదనం పెంపుదల, అటవీ అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణను మరింత వేగవంతం చేయాలని మంత్రి వినయ్ కుమార్ కు దిశానిర్దేశర చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల సాధనకు అటవీ శాఖ పూర్తి నిబద్ధతతో పనిచేస్తుందని పీసీసీఎఫ్ వినయ్ కుమార్ ఈ సందర్భంగా మంత్రికి హామీ ఇచ్చారు. అడవుల సంరక్షణకు అహర్నిశలు కృషి చేస్తూ, అటవీ సంపదను కాపాడుతున్న అటవీ అధికారులు, సిబ్బందికి ప్రతి ఏటా అవార్డులు, నగదు ప్రోత్సహకాలు అందించేలా చర్యలు చేపట్టినందుకు గాను పిసిసిఎఫ్ వినయ్ కుమార్ మంత్రి సురేఖ గారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అటవీ రంగంలో ఈ చర్య మైలురాయిగా నిలుస్తుందని, అటవీ సిబ్బంది సేవలకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవానికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు. పదవీ విరమణ తర్వాత తనను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ పిసిసిఎఫ్ సువర్ణను మంత్రి కొండా సురేఖ చీరతో సత్కరించి, అభినందించారు. అటవీ శాఖకు ఆమె అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. పదవీవిరమానంతర జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.


---

# కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు

**మీడియా,కమ్యూనికేషన్ నోడల్ అధికారులతో భేటీ**

**తెలంగాణ సమాచార,**

**పౌరసంబంధాల శాఖ అధికారుల హాజరు**





న్యూఢిల్లీ,జూలై3(ఆర్ఎన్ఎ): భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన ఒకరోజు మీడియా / కమ్యూనికేషన్ నోడల్ అధికారుల జాతీయ సదస్సులో తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖకు చెందిన జిల్లా పౌర సంబంధాల అధికారులు, మీడియా నోడల్ అధికారులు, సోషల్ మీడియా నోడల్ అధికారులు పాల్గొన్నారు. దేశంలోని 15 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 240 మంది జిల్లా పౌర సంబంధాల అధికారులు హాజరైన ఈ సదస్సులో ఎన్నికల నిర్వహణలో కమ్యూనికేషన్ పాత్ర, మీడియా నిర్వహణ, ఎన్నికల చట్టాలు, డిజిటల్ సాంకేతికత వినియోగం, తప్పుడు ప్రచారాల నియంత్రణ, సోషల్ మీడియా సవాళ్లు, ఎన్నికల సమాచారాన్ని ప్రజలకు వేగంగా చేరవేసే విధానాలపై ఎన్నికల సంఘం అధికారులు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక, పారదర్శక ఎన్నికల నిర్వహణలో మీడియా, ప్రజా సంబంధాల అధికారుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసే అధికారిక సమాచారాన్ని ప్రజలకు వేగంగా చేరవేయడంతో పాటు తప్పుడు ప్రచారం, అపోహలు, దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాల్సిన బాధ్యత కమ్యూనికేషన్ అధికారులపై ఉందని పేర్కొన్నారు. ÷-రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ పక్రియ ప్రాధాన్యాన్ని వివరిస్తూ, పౌరసత్వ చట్టం-1955 నిబంధనలకు అనుగుణంగా అర్హులైన భారతీయ పౌరుల పేర్లు మాత్రమే ఓటరు జాబితాలో ఉండేలా ఈ పక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల పక్రియపై ప్రజల్లో అపోహలు తొలగించి వాస్తవాలను చేరవేయడంలో మీడియా, ప్రజా సంబంధాల అధికారుల పాత్ర అత్యంత ముఖ్యమని చెప్పారు. సదస్సులో ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, ఫారం-17సీ, ఆర్టికల్-324 కింద ఎన్నికల సంఘానికి ఉన్న అధికారాలు, ఎన్నికల ప్రచార నిబంధనలు, పెయిడ్ న్యూస్ నియంత్రణ, సోషల్ మీడియా, కృత్రిమ మేధ వల్ల ఎదురవుతున్న సవాళు ్ల, వాటిని ఎదుర్కొనే వ్యూహాలపై ఎన్నికల సంఘం సీనియర్

అధికారులు ప్రత్యేక ప్రజెంటేషన్లు ఇచ్చారు. అలాగే, ఎన్నికల సంఘం రూపొందించిన సమగ్ర డిజిటల్ వేదిక ద్వారా ఓటరు నమోదు, ఓటరు వివరాల సవరణ, పోలింగ్ కేంద్రాల సమాచారం, అభ్యర్థుల అఫిడవిట్లు, ఎన్నికల ఫలితాలు తదితర సేవలను ఒకే వేదికపై ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన విధానాన్ని వివరించారు. ప్రతి స్మార్ట్‌ఫోన్ వినియోగదారుడు వినియోగించేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. సదస్సులో ఎన్నికల కమ్యూనికేషన్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించే విధానాలు, మీడియాతో సమన్వయం, సోషల్ మీడియా వినియోగం, ప్రజల్లో ఎన్నికలపై అవగాహన పెంపు, తప్పుడు ప్రచారాన్ని వేగంగా ఖండించే వ్యూహాలపై విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు. తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారుల కార్యాలయం నుంచి అదనపు ప్రధాన ఎన్నికల అధికారి ఎన్. శంకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రసన్నరాజ్, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ సంయుక్త సంచాలకులు యు. వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనరేట్ పౌర సంబంధాల అధికారులు ఎం. కిరణ్మయి, ఏ. వనజతో పాటు మీనాక్షి, ఇందిర, అనిల్, విశ్వేశ్ తదితర జిల్లా ప్రజా సంబంధాల అధికారులు పాల్గొన్నారు.



# ఎఐ సాయంతో డీప్‌ఫేక్ చిత్రాలు

**బాంబే హైకోర్టును ఆశ్రయించిన ప్రీతిజింతా**

**బాలీవుడ్ ప్రముఖ నటి ప్రీతి జింతా బాంబే హైకోర్టును ఆశ్రయించింది.**

తన అనుమతి లేకుండా

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వాడి సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రాలు, మార్ఫింగ్ చేసిన అసభ్యకర కంటెంట్‌కు వ్యతిరేకంగా ఆమె కోర్టుకు వెళ్లింది. ఈ కంటెంట్‌ను ఇంటర్నెట్ నుండి పూర్తిగా తొలగించేలా అత్యవసర ఆదేశాలు ఇవ్వాలని ఆమె కోర్టును కోరారు. ఇక ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మాధవ్ జామదార్.. కంటెంట్‌ను వెబ్‌సైట్ల నుండి తొలగించడానికి ఒక సులువైన విధానాన్ని రూపొందించాలని ఇరు పక్షాలకు సూచించింది. కాగా దీనిపై తదుపరి విచారణ జూలై 6న జరగనుంది. ప్రీతి జింతా దాఖలు చేసిన ఈ వ్యాజ్యంలో గూగుల్, మెటా వంటి సోషల్ మీడియా సంస్థలతో పాటు డొమైన్ నేమ్ రిజిస్ట్రార్లను ప్రతివాదులుగా చేర్చారు. నటి తరపు సీనియర్ అడ్వకేట్ వెంకటేష్ ధోండ్ వాదనలు వినిపిస్తూ.. రోజురోజుకూ ఈ డీప్‌ఫేక్స్ నాణ్యత పెరుగుతోందని, అందువల్ల తక్షణమే సదరు లింకులను తొలగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. మరోవైపు గూగుల్, మెటా సంస్థల తరపు న్యాయవాదులు స్పందిస్తూ.. వివాదాస్పద లింకులను తొలగించడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే సాధారణ చట్టబద్ధమైన కంటెంట్‌ను ముందస్తుగా పర్యవేక్షించి బ్లాక్ చేయాలనే నిబంధనలు విధించవద్దని కోర్టును అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. సాధారణ కంటెంట్‌కు ఇబ్బంది లేకుండా, కేవలం అభ్యంతరకర లింకులను మాత్రమే తొలగించేలా ఒక ప్రాక్టికల్ ప్రోటోకాల్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు.




# నాగబంధం గ్రాఫిక్స్ హైలెట్

**కథా కథనంలో కనిపించని పట్టు**

సినిమా నిర్మాణ దశ నుంచే తెలుగు ఆడియెన్స్‌లో ఎంతో ఆసక్తిని రేకెత్తించిన చిత్రం నాగబంధం. భారీ గ్రాఫిక్ హంగులతో విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. డివైన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ హీరోగా నటించగా, అభిషేక్ నామా దర్శకత్వం వహించారు. భారీ అంచనాలతో ఈ సినిమా శుక్రవారం విడుదలై ప్రేక్షకులను మెప్పించింది. అనాథ అయిన రుద్ర (విరాట్ కర్ణ)ను పద్మమ్మ (శరణ్య) చేరదీసి సొంత కొడుకులా పెంచుతుంది. తన చెల్లెలి (సోనియా సింగ్) పెళ్లిని రాజు అనే యువకుడితో ఘనంగా చేయాలని రుద్ర అనుకుంటాడు. సరిగ్గా పెళ్లి సమయంలో రంగనాథ స్వామి ఆలయంలోని బ్రహ్మకమలం కోసం రుద్ర కుటుంబంపై జుల్ఫికర్ అలీ (రిషబ్) దాడి చేస్తాడు. ఈ ప్రమాదంలో రుద్ర ఫ్యామిలీలోని అందరూ చనిపోతారు. వేల ఏళ్లుగా రంగనాథ స్వామి ఆలయంలో పూజలందుకుంటున్న బ్రహ్మకమలంతో రుద్రకు ఉన్న సంబంధం ఏమిటి? ఆ బ్రహ్మకమలాన్ని దొంగతనం చేయాలని ఆర్కియాలజిస్ట్ ప్రభాకర్ (జగపతిబాబు)తో పాటు అతని కూతురు పార్వతి (నభా నటేష్) ఎలాంటి ప్రయత్నాలు చేశారు? ఆలయంలోని బ్రహ్మకమలం, గరుడ మంత్రాలతో పాటు నాగబంధం గ్రంథం సాయంతో అమరత్వం పొందాలని జుల్ఫికర్ అలీ, భైరాగి (గరుడ రామ్) ఎలాంటి మారణహోమానికి పాల్పడ్డారు? కైలాస పర్వతంలోని విరాటస్వామి ఆలయంలోని ఓ గదిలో ఉన్న రహస్యం ఏమిటి? 17వ శతాబ్దంలో హిందూ దేవాలయాలను దోచుకున్న అబ్దాలీని నాగసాధువు ఎలా నిలువరించాడు? అన్నదే నాగబంధం మూవీ కథ. కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయానికి నాగబంధం రక్షణగా ఉందనే కథ ప్రచారంలో ఉంది. ఆ నాగబంధాన్ని విచ్ఛిన్నం చేయాలంటే గరుడ మంత్రాలు తెలిసి ఉండాలని పురాణాల్లో రాసి ఉంది. ఈ పాయింట్ నుంచే దర్శకుడు అభిషేక్ నామా స్ఫూర్తి పొంది నాగబంధం కథను రాసుకున్నారు. ఈ చిన్న పాయింట్‌కు సనాతన ధర్మం, హైందవ సంస్కృతితో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్, లవ్‌స్టోరీని జోడించి సినిమాను రూపొందించారు. నాగబంధం విముక్తి కోసం ప్రయత్నించే అసాంఘిక శక్తులు, దేవుడి అండతో వారిని ఎదుర్కొనే సామాన్యుడైన హీరో.. ఈ అంశాల చుట్టే నాగబంధం కథ సాగుతుంది. ప్రతి ఫ్రేమ్ కలర్‌ఫుల్‌గా ఉంటుంది. అబ్బురపరిచే సెట్స్, అదిరిపోయే గ్రాఫిక్స్ లార్జర్ దేన్ లైఫ్‌లాంటి అనుభూతిని అందిస్తాయి. యాక్షన్ ఎపిసోడ్స్ బాగున్నాయి. భైరవకోన ఎపిసోడ్, మానసాదేవి టెంపుల్‌లో జరిగే ఫైట్‌తో పాటు అబ్దాలీ మనుషులకు, నాగసాధువులకు మధ్య జరిగే వార్ సీన్లు గూస్‌బంప్స్ కలిగిస్తాయి. అయితే యాక్షన్ సీక్వెన్స్‌లు సుదీర్ఘంగా సాగడం మాత్రం సినిమాకు మైనస్‌గా మారింది. నాగబంధం కథను మొదలుపెట్టిన తీరు బాగుంది. ఫ్యామిలీ సీన్లు కథకు పెద్దగా అతకలేదు. కథ మొత్తం బ్రహ్మకమలం చుట్టే తిరగడంతో సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది. రెండు డిఫరెంట్ షేడ్స్‌తో సాగే పాత్రలో హీరోగా విరాట్ కర్ణ మెప్పించాడు. నాగసాధువుగా అతని లుక్ బాగుంది. యాక్షన్ సన్నివేశాల్లో మెప్పించినా, ఎమోషనల్ సీన్ల పరంగా ఇంకా పరిణితి చూపించాల్సి ఉంది. నభా నటేష్‌కు మంచి రోల్ దక్కింది. పాజిటివ్, నెగెటివ్ కోణాల్లో ఆమె పాత్ర సాగుతుంది. కొద్దిసేపు డ్యూయల్ రోల్‌లో కనిపిస్తుంది. విలన్‌గా రిషబ్ డైలాగ్ డెలివరీ, బాడీలాంగ్వేజ్ విభిన్నంగా ఉన్నాయి. మరో హీరోయిన్ ఐశ్వర్య మీనన్‌కు ఒకటి రెండు డైలాగ్స్ తప్ప పెద్దగా ఇంపా÷-టర్గ÷న్స్ లేదు. జగపతిబాబు, మురళీ శర్మ, మహేష్ మంజ్రేకర్, శరణ్య, అనసూయ, సోనియా సింగ్, అంకిత్ కొయ్యతో పాటు సినిమాలో చాలామందే యాక్టర్లు కనిపిస్తారు కానీ, తమ నటనను చాటిచెప్పే అవకాశం ఎవరికీ దక్కలేదు. విజువల్స్, గ్రాఫిక్స్ పై పెట్టిన శ్రద్ధ కథపై కూడా పెట్టి ఉంటే నాగబంధం రిజల్ట్ మరోలా ఉండేది. చిన్న చిన్న లోపాలున్నా నాగబంధం ప్రేక్షకులను కొంతవరకు మెప్పిస్తుంది.

# ఆసక్తికరంగా సాగిన రావు బహదూర్




'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని

మెప్పించిన దర్శకుడు వెంకటేశ్ మహా. ఇప్పుడాయన సత్యదేవ్‌తో కలిసి చేసిన ప్రయోగాత్మక చిత్రం 'రావు బహదూర్'. దీనికి మహేశ్‌బాబు స్వయంగా సమర్పకుడిగా వ్యవహరించడం.. ఇందులో సత్యదేవ్ భిన్న గెటప్పుల్లో కనిపించనుండటం.. టీజర్, ట్రైలర్లు ఆసక్తిరేకెత్తించేలా ఉండటంతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి అంచనాలేర్పడ్డాయి. 1968 – 1991 మధ్య కాలంలో సాగే కథ ఇది. రామప్ప రావు బహదూర్ (సత్యదేవ్) ఓ రాజవంశీకుడు. కాలేయ క్యాన్సర్‌తో పోరాడుతూ జీవిత చరమాంకంలో ఉంటాడు. అతను కొన్ని నెలలకు మించి బతకడని డాక్టర్లు చెప్పినప్పటికీ.. వాళ్ల అంచనాల్ని తలకిందులు చేస్తూ నిక్షేపంగా జీవిస్తుంటాడు. అయితే, తీవ్రమైన మానసిక రుగ్మతలతో సతమతమవుతుంటాడు. ముఖ్యంగా అతన్ని ఓ అనుమానం పెనుభూతంలా పట్టిపీడిస్తుంటుంది. దాన్ని తీరిస్తే చాలు.. సంతోషంగా ప్రాణం వదిలేస్తానని తన మిత్రుడు, వ్యక్తిగత వైద్యుడు ఆచారి (వికాస్ ముప్పాల) దగ్గర మాట తీసుకుంటాడు. మరి అతనికున్న ఆ అనుమానమేంటి? దానివల్ల అతని చుట్టూ ఉన్న వాళ్లని ఎన్ని రకాలుగా ముప్పుతిప్పలు పెట్టాడు? అసలు రామప్ప గతమేంటి? రేణుక (దీపా థామస్)తో ప్రేమ, పెళ్లి ప్రయాణం ఎలా సాగింది? ఆమెకి దూరంగా రామప్ప ఒంటరిగా జీవించడానికి వెనకున్న కారణమేంటి? అన్నది సినిమా కథ. ఇదొక విభిన్నమైన సైకలాజికల్ డ్రామా. జీవిత చరమాంకంలో ఉన్న ఓ రాజవంశీకుడు తనకున్న అనుమానం అనే జబ్బుతో చుట్టూ ఉన్న వాళ్లని సైకలాజికల్‌గా ఆడుకుంటూ తన కోరికని ఎలా నెరవేర్చుకున్నాడన్నది క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. పైకిది ఓ రాజవంశ కథలా కనిపించినా.. అంతర్లీనంగా సమాజంలో తరతరాలుగా గూడుకట్టుకుపోయిన వివక్షాపూరిత వ్యక్తిత్వాల గురించి చర్చిస్తుంది. ప్రధానంగా కుల వ్యవస్థ, రంగు, రక్తసంబంధాలు, వారసత్వ హోదాపై ఉన్న పిచ్చిని ఈ చిత్రం బలంగా ప్రశ్నిస్తుంది. కానీ, ఈ సినిమాతో దర్శకుడు వెంకటేశ్ మహా చెప్పాలనుకున్న విషయం ఆలోచన రేకెత్తించేదే అయినా.. దాన్ని ఆద్యంతం జనరంజకంగా మలచడంలో అక్కడక్కడా తడబడ్డారు. ఓ ఫొటో ఫ్రేమ్ నుంచి బయటకొచ్చిన పిల్లాడిని ఊడలు తరుముకుంటూ రావడం.. తనని తిరిగి సమాధిలో బంధించడం.. కట్ చేస్తే మంచం పట్టిన స్థితిలో వృద్ధ పాత్రలో హీరోని పరిచయం చేయడం.. ఇలా ఆరంభ సన్నివేశాలు ఏదో కొత్త కథని, కొత్త ప్రపంచాన్ని చూడబోతున్నామన్న ఆసక్తిని కలిగించేలా చేస్తాయి. కానీ, సినిమాలో వేగం కనిపించదు. ప్రేక్షకుడికి అసలు కథేంటన్నది అంతుచిక్కడానికి విరామం వరకు వేచి చూడాల్సి వస్తుంది. భువనాలయ ప్రపంచం.. అందులోని రావు బహదూర్ జీవితం.. అతని గతం.. రేణుకతో ప్రేమాయణం అన్నీ నెమ్మదిగా సాగిపోతుంటాయి.



# హృత్రిక్, సుసానే విడాకులు

**భరణంగా 400 కోట్లు అంటూ వైరల్**


హృతిక్ రోషన్, సుసానే ఖాన్ విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే.. విడాకుల తర్వాత సుసానే రూ.400 కోట్ల భరణం డిమాండ్ చేశారనే వార్తలు వైరల్ అయ్యాయి. వాటిపై ఆమె సోదరి ఫరాఖాన్ తాజాగా స్పందించారు. ఈ విడాకులు ఇరువర్గాల అంగీకారంతోనే జరిగాయని.. ఇప్పటికీ రెండు కుటుంబాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. హృతిక్ సుసానే విడాకులపై సోషల్ మీడియాలో, బయటా పెద్ద రచ్చ జరిగింది. వారి వ్యక్తిగత జీవితంపై చాలా మంది రకరకాల అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కానీ, వారిద్దరూ ఆ క్లిష్ట పరిస్థితిని ఎంతో గౌరవప్రదంగా, హుందాగా ఎదుర్కొన్నారు. ఇక.. సుసానే రూ.400 కోట్ల భరణం తీసుకున్నారన్న వార్తల్లో నిజం లేదు. భరణం తీసుకుని ఆమె మరింత ధనవంతురాలయ్యారని కామెంట్స్ చేస్తున్నారు. అవి చూసి నా మనసు ఎంతో బాధపడుతోంది. ఆ వార్తలు పచ్చి అబద్ధం అని స్పష్టం చేశారు. దీంతో ఈ వార్తలకు బ్రేక్ పడింది.

## సమంతకు కంగ్రాట్స్ చెప్పిన

# లెనిన్ అఖిల్




అక్కినేని యంగ్ హీరో అఖిల్ నటిస్తున్న తాజా చిత్రం 'లెనిన్'. ఈ సినిమా జులై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు అఖిల్. ఇక చిత్ర ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ తాజా ఇంటర్వ్యూలో ఆయన టాలీవుడ్ రీసెంట్ ఇండస్ట్రీ హిట్ 'మా ఇంటి బంగారం' సినిమా గురించి అందులో సమంత నటన గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'లెనిన్' ప్రమోషన్స్ బిజీ వల్ల తాను ఇంకా 'మా ఇంటి బంగారం' సినిమా చూడలేదని, కానీ ఆ చిత్ర ట్రైలర్ చూశానని అఖిల్ వెల్లడించారు. ట్రైలర్ వైబ్ అద్భుతంగా ఉందని, చూసినప్పుడే ఇది కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని తనకు అనిపించిందని చెప్పారు. ఒక మంచి ఇంటికి కోడలిగా వెళ్లి, ఆ కుటుంబ సభ్యులందరితో బంగారం అనిపించుకోవాలనే చక్కటి ఫ్యామిలీ ఎలిమెంట్‌కు పవర్‌ఫుల్ యాక్షన్‌ను జోడించి సినిమాను చాలా కొత్త కాన్సెప్ట్‌తో, సహజంగా తెరకెక్కించారని ఆయన ప్రశంసించారు. ముఖ్యంగా ఒక మహిళా ప్రధాన పాత్రతో ఆ స్థాయి యాక్షన్ సీన్స్ చేయించడం నిజంగా అద్భుతమని కొనియాడారు. ఈ చిత్రంలో సమంత పాత్రను అద్భుతంగా పండించిందని మెచ్చుకుంటూ, కంగ్రాట్స్ సామ్ అంటూ సమంతతో పాటు 'మా ఇంటి బంగారం' చిత్రబృందానికి అఖిల్ తన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విడాకుల తర్వాత కూడా అక్కినేని కుటుంబ సభ్యులతో, ముఖ్యంగా అఖిల్‌తో సమంతకు ఉన్న ఈ రిలేషన్ పరస్పర గౌరవం అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇకపోతే అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఇప్పటివరకు ఆశించిన స్థాయి విజయం అందుకోలేకపోయినా, కొత్త ఉత్సాహంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం లెనిన్ జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అఖిల్ తన కెరీర్, మూడు సంవత్సరాల విరామం, భవిష్యత్ ప్రణాళికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూడు సంవత్సరాలుగా తన నుంచి సినిమా రాకపోవడంతో అభిమానులు నిరాశ చెందారని అఖిల్ అన్నారు. ఇంత పెద్ద గ్యాప్ వచ్చినందుకు ముందుగా అభిమానులందరికీ క్షమాపణలు చెబుతున్నాను. కానీ ఇకపై సినిమాల మధ్య ఇంత విరామం ఉండదన్నాడు. వరుసగా సినిమాలు చేస్తాను. ఒకవేళ మళ్లీ ఇంత సమయం తీసుకుంటే మా ఇంటికొచ్చి నన్ను కొట్టండి. ఆ బాధ్యతను నేనే తీసుకుంటున్నాను అంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. గత కొద్ది రోజులుగా విశ్రాంతి లేకుండా పని చేస్తున్నా, అభిమానుల ప్రేమ, ఉత్సాహం నాకు కొత్త శక్తిని ఇచ్చాయి. ఈసారి నన్ను నమ్మండి అని ఆయన అన్నారు. దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న 'లెనిన్'లో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రాన్ని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మించారు.





## 36 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిన ఉనై సైమన్

ఫిఫా ప్రపంచ కప్ 2026 లో స్పెయిన్ జట్టు తన విజయ పరంపరను కొనసాగిస్తూ ఘనంగా ప్రీక్వార్టర్స్‌కు చేరుకుంది. టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన రౌండ్-32 పోరులో స్పెయిన్ ఏకపక్షంగా ఆస్ట్రియాను 3-0 తేడాతో చిత్తు చేసింది. మ్యాచ్‌లో స్పెయిన్ స్టార్ ప్లేయర్ మైకెల్ 36వ, 89వ నిమిషాల్లో రెండు అద్భుతమైన గోల్స్ సాధించగా, పెడ్రో పోర్రో 66వ నిమిషంలో మరో గోల్ కొట్టి జట్టుకు భారీ విజయాన్ని ఖాయం చేశాడు. ఈ విజయంతో పాటు స్పెయిన్ గోల్ కీపర్ ఉనై సైమన్ ఫుట్‌బాల్ చరిత్రలో ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకుని, 36 ఏళ్లనాటి సుదీర్ఘ రికార్డును బద్దలు కొట్టాడు. ప్రపంచకప్ బరిలో ప్రత్యర్థులకు సింహస్వప్నంగా మారిన ఉనై సైమన్, ఏకంగా 519 నిమిషాల పాటు ప్రత్యర్థులను ఒక్క గోల్ కూడా చేయనీయకుండా అడ్డుకుని సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. దీనితో 1990 వరల్డ్ కప్‌లో ఇటలీ లెజెండరీ ప్లేయర్ వాల్టెర్ జెంగా నెలకొల్పిన 517 నిమిషాల నాటి క్లీన్-షీట్ ఘనతను సైమన్ అధిగమించాడు.గత ప్రపంచ కప్ నుంచి ఈ స్పెయిన్ గోల్ కీపర్ అద్భుత ఆటతీరుకు తిరుగులేకుండా పోయింది. చివరిగా 2022 ప్రపంచ కప్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో జపాన్ జట్టు స్పెయిన్‌పై 51వ నిమిషంలో గోల్ చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు జరిగిన ఏ మ్యాచ్‌లోనూ స్పెయిన్ నెట్‌లోకి బంతిని పంపడం ప్రత్యర్థులకు సాధ్యం కాలేదు.ఈసారి లీగ్ స్టేజ్‌లో ఆడిన మూడు మ్యాచుల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో గ్రూప్ ఎ లో అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్న స్పెయిన్.. ఇప్పుడు నాకౌట్ మ్యాచ్‌లోనూ ఆస్ట్రియాను గోల్ కొట్టనీయకుండా ఉనై సైమన్ అడ్డుకోవడంతో అప్రతిహతంగా దూసుకుపోతోంది. ప్రీక్వార్టర్స్‌లో (రౌండ్-ఆఫ్-16) స్పెయిన్ జట్టు తదుపరి పోరులో క్రిస్టియానో రొనాల్డో నాయకత్వంలోని బలమైన పోర్చుగల్ జట్టుతో తలపడనుంది. ఫిఫా వరల్డ్ కప్ 2026 నాకౌట్ పోరులో అభిమానులను ఉర్రూతలూగించే హై-డ్రామా మ్యాచ్ చోటుచేసుకుంది. స్టార్ స్ట్రైకర్ క్రిస్టియానో రొనాల్డో, యువ సంచలనం గొంకాలో రామోస్ అద్భుత గోల్స్‌తో పోర్చుగల్ జట్టు 2-1 తేడాతో బలమైన క్రొయేషియాను మట్టికరిపించింది. హోరాహోరీగా సాగిన ఈ రౌండ్-ఆఫ్-32 పోరులో విజయం సాధించడం ద్వారా పోర్చుగల్ ప్రిక్వార్టర్స్ (రౌండ్-ఆఫ్-16) కు దూసుకెళ్లింది.

## టీ20తో గ్లోబల్ స్పోర్ట్స్‌గా క్రికెట్

న్డే ఇంటర్నేషనల్ క్రికెట్ యొక్క దీర్ఘకాలిక భవిష్యత్తుపై భారత స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి కేవలం టీ20 ఫార్మాట్ మాత్రమే అత్యంత అనుకూలమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. తక్కువ సమయంలో ముగిసే మ్యాచ్‌లను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు ఎక్కువగా ఇష్టపడతారని, క్రికెట్‌ను ఒక గ్లోబల్ స్పోర్ట్స్‌గా మార్చాలనే ఐసీసీ ఆశయాలకు ఈ ఫార్మాట్ ఎంతో కీలకమని అశ్విన్ పేర్కొన్నారు. క్రికెట్ చరిత్రలోనే ఒక కీలకమైన మలుపు తిరుగుతున్న తరుణంలో అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు 128 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత, 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ మళ్లీ రీ-ఎంట్రీ ఇవ్వబోతోంది. చివరిగా 1900 పారిస్ ఒలింపిక్స్‌లో మాత్రమే క్రికెట్ పోటీలు జరిగాయి. వీటికి సంబంధించిన అర్హత ప్రమాణాలను కూడా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇటీవల అధికారికంగా ప్రకటించింది.వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం అశ్విన్ మాట్లాడుతూ.. "మరో రెండు సంవత్సరాలలో ఒలింపిక్స్ జరగబోతోంది. క్రికెట్‌ను ప్రపంచ స్థాయి క్రీడగా మార్చడంలో ఐసీసీ నిజంగానే సీరియస్‌గా ఉంటే, ప్రస్తుతం నడుస్తున్న వివిధ టీ20 లీగ్‌లలోని జట్లు ఈ విస్తరణలో చాలా కీలక పాత్ర పోషిస్తాయి" అని అన్నారు. అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ లో 'సాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్' జట్టు తరఫున ఆడుతున్న అశ్విన్, ప్రపంచవ్యాప్తంగా ఫ్రాంచైజీ టీ20 లీగ్‌ల వేగవంతమైన వృద్ధి మరియు ఒలింపిక్స్‌లో క్రికెట్ చేరడం వల్ల ఈ క్రీడకు ఆటగాళ్లు మరియు అభిమానుల సంఖ్య విపరీతంగా పెరుగుతుందని విశ్వసిస్తున్నారు. అదే సమయంలో 50 ఓవర్ల ఫార్మాట్ ఉనికిపై ఆయన నేరుగా ప్రశ్నలు లేవనెత్తారు. "క్రికెట్ మరింత పెద్దగా విస్తరించాలంటే ఇదే సరైన మార్గం. దీనివల్ల వివిధ దేశాల నుంచి ఎక్కువ మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లు వెలుగులోకి వస్తారు. ఏడాది పొడవునా జరిగే లీగ్‌లకు కూడా ఇది చాలా అవసరం. క్రీడగా టీ20 ఫార్మాట్ ఎప్పటికీ నిలిచిపోతుంది. కానీ, వన్డే క్రికెట్ భవిష్యత్తు ఎంతవరకు ఉంటుందో నాకైతే ఖచ్చితంగా తెలియడం లేదు" అని అశ్విన్ నిర్మొహమాటంగా చెప్పారు.







భారత తుది జట్టు (అంచనా): శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), సంజూ సామ్సన్/వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, ప్రిన్స్ యాదవ్, అర్ష్ దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి

## రెండో టి20 కోసం

# భారత జట్టులో మార్పులు!!

### ప్రిన్స్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకునే చాన్స్.. వైభవ్ సూర్యవంశీ కూడా తుది జట్టులోకి..!?

భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టి20 శనివారం జరగనుంది. మాంచెస్టర్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. తొలి టి20 వర్షం కారణంగా రద్దయిన సంగతి తెలిసిందే. దాంతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో తొలి పోరు వృధా అయ్యింది. ఐర్లాండ్ చేతిలో టి20 సిరీస్ ఓటమి తర్వాత భారత్ ప్రదర్శనపై చాలా మందిలో అనుమానాలు రేకెత్తాయి. ముఖ్యంగా భారత బ్యాటింగ్ విషయంలో చాలా ప్రశ్నలే మొదలయ్యాయి.



**ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో భారత జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ఘోరంగా ఉంది. ఎన్నడూ లేని విధంగా ఐర్లాండ్ చేతిలో వైట్ వాష్ అయ్యింది. ఇక ఐర్లాండ్ కంటే బలమైన ఇంగ్లండ్‌తో టి20 సిరీస్ కావడం.. టీమిండియా ఫామ్ బాగాలేకపోవడంతో ఈ సిరీస్‌లో భారత ప్రదర్శన ఎలా ఉంటుందనే దానిపై అభిమనుల్లో ఉత్కంఠ నెలకొని ఉంది.**

ఇక రద్దు అయిన తొలి టి20లో భారత బ్యాటింగ్ ఫర్వాలేదనిపించింది. అభిషేక్ శర్మ, శ్రేయస్ అయ్యర్‌లు అర్ధ సెంచరీలతో కదం తొక్కారు. శివమ్ దూబే మెరుపులు మెరిపించాడు. అయితే సంజూ సామ్సన్ మరోసారి విఫలం అయ్యాడు. కేవలం పరుగుల మాత్రమే చేశాడు. అది కూడా 7 బంతులు ఎదుర్కొని. ఈ క్రమంలో రెండో టి20 కోసం భారత జట్టులో మార్పులు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెండు మార్పులు జరిగే ఛాన్స్ ఉంది. రవి బిష్ణోయ్ స్థానంలో ప్రిన్స్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఐర్లాండ్‌తో జరిగిన రెండో టి20లో ప్రిన్స్ యాదవ్ 3 వికెట్లు తీశాడు. అయితే అనూహ్యంగా అతడిని ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టి20 నుంచి పక్కన పెట్టారు. అయితే రెండో టి20లో అతడు బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. ఇక చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీని తుది జట్టులో తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయి. వరుసగా విఫలం అవుతున్న సంజూ సామ్సన్‌ను పక్కన పెట్టే అవకాశాలు ఉన్నాయి. గత మూడు మ్యాచ్‌ల్లో కలిపి 10 పరుగులు కూడా చేయలేకపోయాడు. దాంతో సంజూను పక్కన పెట్టాలని.. వైభవ్‌కు అవకాశం ఇవ్వాలనే ఒత్తిడి టీమిండియా మేనేజ్‌మెంట్ మీద ఎక్కువ అవుతుంది. ఈ ఏడాది జరిగిన టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఛాంపియన్‌గా నిలవడానికి ముఖ్య కారణం అయిన సంజూ సామ్సన్‌ను రెండు మ్యాచ్‌ల్లో విఫలం అయినంత మాత్రాన పక్కన పెట్టడం మంచి ఆలోచన కాదేమో అన్న దోరణిలో కోచ్ గంభీర్ ఉన్నట్లు సమాచారం. అయితే ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టి20లో కూడా విఫలం అయ్యాడు. ఒకవేళ సంజూను రెండో టి20లో కొనసాగిస్తే మాత్రం అతడికి అది చావోరేవో లాంటి మ్యాచ్. విఫలం అయితే మాత్రం మూడో టి20 నుంచి వైభవ్ ఓపెనర్‌గా ఆడే అవకాశం ఉంది. అయితే రెండో టి20లోనే వైభవ్‌కు ఛాన్స్ వస్తుందని అభిమానులు ఆశతో ఉన్నారు. ఇషాన్ కిషన్ గత రెండు మ్యాచ్‌ల్లోనూ రనౌట్ అయ్యాడు. శ్రేయస్ అయ్యర్ ఫామ్‌లోకి రావడం శుభ పరిణామం. తిలక్ వర్మ పరుగులు చేస్తున్నా.. నెమ్మదిగా చేస్తున్నాడు. ఇక బౌలర్లు ఫర్వాలేదనిపిస్తున్నారు.

## మెదక్?పై నల్గొండ ఘన విజయం

నురాగ్ నల్గొండ నైట్స్ గెలుపు ట్రాక్ ఎక్కింది. గత మ్యాచ్?లో ఖమ్మం చేతిలో ఓడిన నల్గొండ, తాజాగా మెదక్?ను చిత్తు చేసింది. ఉప్పల్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్?లో మెదక్?పై నల్గొండ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మెదక్ నిర్దేశించిన 181 పరుగుల టార్గెట్?ను నల్గొండ 16.3 ఓవర్లలోనే ఛేదించింది. ఓపెనర్ గౌరవ్ రెడ్డి (101 నాటౌట్) సెంచరీతో ఆకట్టుకున్నాడు. జశ్వంత్ మోతె (34 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. మెదక్ బౌలర్లలో అర్జున్, మధుకర్ చెరో 1 వికెట్ పడగొట్టారు. ఓ మోస్తారు ఛేదనను నల్గొండ ఘనంగానే ఆరంభించింది. గౌరవ్ రెడ్డి తొలి నుంచే దూకుడుగా ఆడడంతో పవర్ ప్లేలోనే భారీగా పరుగులు వచ్చాయి. జస్వంత్ కూడా ఆకట్టుకున్నాడు ఈ ఇద్దరు తొలి వికెట్?కు 40 బంతుల్లోనే 83 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 6.4 ఓవర్ వద్ద జస్వంత్ ఔట్ అయ్యాడు. అయినా గౌరవ్ జోరు తగ్గలేదు. బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. వన్? డౌన్?లో వచ్చిన నితీశ్ (21) స్వల్ప స్కోరుకే మధుకర్ బౌలింగ్?లో 12.2 వద్ద ఔటయ్యాడు. కానీ అప్పటికే నల్గొండ గెలుపు ఖాయమైంది. చివర్లో సెంచరీతోపాటు గౌరవ్ మ్యాచ్?ను కూడా ముగించాడు.



అంతకుముందు బ్యాటింగ్ చేసిన మెదక్ ఫాల్కన్స్? 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. విక్రమ్ నాయక్ (48 పరుగులు నాటౌట్), వరుణ్ ఎర్రమ్ (44 పరుగులు) రాణించారు. శ్రుంజిత్ రెడ్డి (30 పరుగులు), తెలుకుపల్లి రవితేజ (33 పరుగులు) ఫర్వాలేదనిపించారు. నల్గొండ బౌలర్లలో ఇయాన్ సతాని, చింతల రక్షన్ రెడ్డి, అనికేత్ రెడ్డి తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా ఓటమితో మెదక్ టీజీ 20 లీగ్ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది! ఇప్పటిదాకా ఆరు మ్యాచ్?లు ఆడిన ఆ జట్టు కేవలం ఒకే దాంట్లో నెగ్గింది. మిగిలిన ఐదు మ్యాచ్?ల్లోనూ ఓడిపోయి పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది.

## రొనాల్డో ప్రపంచ రికార్డ్ నమోదు

పోర్చుగల్ సాకర్ దిగ్గజం 41ఏళ్ల క్రిస్టియానో ??రొనాల్డో నయా హిస్టరీ క్రియేట్ చేశాడు. 2026 ఫిఫా ప్రపంచ కప్ 'రౌండ్ ఆఫ్ 32'లో క్రొయేషియాతో జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ 2-1 తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలోనే రొనాల్డో ఫిఫా టోర్నమెంట్ చరిత్రలో కీలక రికార్డును కూడా నెలకొల్పాడు. టొరంటో వేదికగా శుక్రవారం తెల్లవారుజామున పోర్చుగల్ - క్రొయేషియా మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్?లో బరిలోకి దిగడంతోనే రొనాల్డో అరుదైన ఘనత సాధించాడు. ఫిఫా చరిత్రలో నాకౌట్ మ్యాచ్ ఆడిన అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డు కొట్టాడు. నేటికి రొనాల్డో వయసు 41ఏళ్ల 147 రోజులు. అంతేకాకుండా ఈ మ్యాచ్?లో అతడు ఓ గోల్ సాధించాడు. సెకండ్ హాఫ్?లో 68వ నిమిషంలో పెనాల్టీ కిక్? ద్వారా ??రొనాల్డో గోల్ కొట్టాడు. దీంతో ఫిఫా హిస్టరీలో నాకౌట్ మ్యాచ్?ల్లో గోల్ సాధించిన అత్యంత పెద్ద వయస్కుడిగానూ రొనాల్డో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అంతకుముందు ఈ రికార్డు పోర్చుగల్ ఆటగాడు పేపే పైన ఉంది. అతడు 39ఏళ్ల 283 రోజుల వయసులో 2022 ప్రపంచకప్‌లో స్విట్జర్లాండ్‌పై గోల్ చేశాడు. దీంతో ఈ మ్యాచ్?కు ముందు పేపే పైనే ఈ రికార్డు కొనసాగుతూ వచ్చింది. తాజాగా దాన్ని రొనాల్డో బ్రేక్ చేశాడు. అయితే ఓవరాల్?గా ఫిఫా ప్రపంచ కప్ చరిత్రలో గోల్ చేసిన అత్యంత పెద్ద వయస్కుడిగా మాత్రం రోజర్ మిలా (కామెరూనియన్) కొనసాగుతున్నారు. అతడు 42ఏళ్ల 39 రోజుల వయస్సులో 1994 ఫిఫా ప్రపంచ కప్‌లో రష్యాపై గోల్ కొట్టాడు. ఫిఫా ప్రపంచ కప్ నాకౌట్ మ్యాచ్‌లో గోల్ సాధించడం రొనాల్డోకు ఇదే తొలిసారి కావడం విశేషం. అతడు అంతకుముందు ఫిఫాలో అనేక గోల్స్ చేసినా, కీలకమైన నాకౌట్ మ్యాచ్?ల్లో మాత్రం గోల్ కొట్టలేదు. తాజా మ్యాచ్?తో రొనాల్డో కెరీర్?లో ఆ లోటు కూడా తీరిపోయింది. ఇక ప్రస్తుత వరల్డ్?కప్?లో రొనాల్డోకు ఇది మూడో గోల్. గ్రూప్ స్టేజ్?లో అతడు ఉజ్బెకిస్థాన్‌పై రెండు గోల్స్ చేశాడు. అలాగే ఓవరాల్?గా ఫిఫాలో రొనాల్డోకు ఇది 15వ గోల్. కెరీర్ చివరిదశలో ఉన్న రొనాల్డో ఈ వరల్డ్?కప్ ముగిసేలోపే రిటైర్మెంట్ ఇచ్చేస్తాడని ప్రచారం మొదలైంది. పైగా దీనిపై తన నిర్ణయాన్ని ఈ వరల్డ్?కప్?లోనే ప్రకటిస్తాడని రొనాల్డో సోదరి ఈ మ్యాచ్?కు ముందు సోషల్ మీడియాలో ఓ పోస్టు షేర్ చేసింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత రొనాల్డో ఈ ప్రచారంపై స్పందించాడు.



ఈవార్తలు
ప్రజావాణి
శనివారం 4-7-2026, జగిత్యాల
www.evarthalu.com
నేటి ఈవార్తలు


నేటి ఈవార్తలు సంపాదకీయం Editorial

# పార్లమెంట్ సమావేశాలపై కసరత్తు !

ఈ నెలాఖరులో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లోనే మరోమారు మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను పెట్టే యోచనలో కేంద్రం ఉంది. అయితే గత సమావేశాల్లో ఈ రెండు బిల్లులు వీగిపోయాయి. అయినా కేంద్రం తన పట్టును విడవకుండా ముందుకు సాగాలన్న యోచన లో ఉంది. ఈ బిల్లులు పాస్ కావాలంటే మూడోవంతు మెజార్టీ అవసరం. అందుకుత తగ్గ కసరత్తు

చేస్తున్నట్లుగా ఉంది. ఇదే సందర్భంలో అన్ని పార్టీలతో చర్చించే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకు సాగాలన్న ఆనవాయితీని బిజెపి ఎప్పుడో విడనాడింది. గతంలో సమస్యలు లేదా బిల్లులకు సంబంధించి ముందస్తు అఖిపలక్ష సమావేశాలు జరిగేవి. కానీ అలాంటి ఆనవాయితీని బిజెపి పాటించడం లేదు. దాదాపు 12 ఏళ్లుగా ఏకాభిప్రాయ సాధనలో మోడీ ఏనాడూ ప్రయత్నం చేయలేదు. ఇకపోతే ఏం జరుగుతుందో కూడా ప్రతిపక్షాల ఊహకు కూడా అందడం లేదు. ఈ క్రమంలో రేపటి బిల్లులను ఎప్పుడు, ఎలా ప్రవేశ పెడతారన్నది కేవలం మోడీ, అమిత్ షాలకు మాత్రమే తెలిసి ఉంటుంది. కేంద్రమంత్రులు, బిజెపి నేతలకు కూడా వీటిపై సమాచారం ఉండకపోవచ్చు. ఇలా గోప్యత పాటించడం వల్ల వచ్చే లాభం ఏమిటన్నది కూడా వారికే తెలుసు. ఇకపోతే పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 20 నుంచి ప్రారంభం కావచ్చని చూచాయగా తెలుస్తోంది. ఇదే సమయంలో సమావేశాలకు ముందుగానే మంత్రివర్గ పునర్వ్యస్థీకరణ ఉంటుందని సమాచారం వస్తోంది. దీంతో ఎవరు ఉంటారు, ఎవరు పోతారన్న లెక్కల్లో ఎంపిలు ఉన్నారు. ఇది కూడా మోడీ, అమిత్ షాల కనుసన్నల్లోనే జరుగుతుందనడంలో సందేహం లేదు. అందుకే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంటే దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందుగానే ఈ మార్పులు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని, కొన్ని కీలక మంత్రిత్వ శాఖల్లో కొత్త నాయకులకు చోటు కల్పించడమే లక్ష్యంగా ప్రధాని మోడీ వ్యూహరచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వరుసగా ప్రధాని మోడీ, అమిత్ షాలు వేర్వేరుగా రాష్ట్రపతిని కలవడం ఈ వార్తలకు బలం చేకూరింది. బీజేపీ సంస్థాగత బృందంలో కూడా నితిన్ నబిన్ నేతృత్వంలో సమూల మార్పులు చేసేందుకు పార్టీ అగ్ర నాయకత్వం జాబితాను ఖరారు చేసింది. ప్రభుత్వంతో పాటు పార్టీలో కూడా సమర్థులైన వారికి బాధ్యతలు అప్పగించే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రభుత్వ పనితీరును మరింత వేగవంతం చేసేందుకు పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు ఉండబోతున్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విద్యాశాఖ బాధ్యతలు అప్పగించి, ఆ స్థానంలో శక్తికాంత దాస్‌ను తీసుకురావచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అనురాగ్ ఠాకూర్ తిరిగి మంత్రివర్గంలోకి వచ్చే అవకాశం బలంగా ఉంది. పరీక్షల లీకేజీలు, ఆర్థిక సవాళ్ల నేపథ్యంలో సమర్థవంతమైన నాయకత్వం అవసరమని ప్రధాని భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ధర్మేందర ప్రధాన్‌ను తప్పించే అవకాశాలు కూడా లేకపోలేదు. మరోవైపు పంకజ్ చౌదరి, హర్ష్ మల్హోత్రా వంటి మంత్రులు పార్టీ సంస్థాగత బాధ్యతల్లోకి వెళ్లగా, జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టు స్థానాల్లో కొత్త ముఖాలను కేబినెట్లోకి తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్,పంజాబ్ రాష్ట్రాల నుంచి మరికొందరు సమర్థ నేతలను మంత్రివర్గం లోకి తీసుకునే అవకాశం ఉంది. బెంగాల్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన నేపథ్యంలో అక్కడి ఎంపీలకు ప్రాధాన్యత దక్కవచ్చు. శివసేన రెబెల్ వర్గం నుంచి ఒకరిద్దరికి, ముఖ్యంగా శ్రీకాంత్ షిండేకు అవకాశం లభించవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆప్ రెబెల్ ఎంపీలు రాఘవ్ చద్దా లేదా అశోక్ మిట్టల్

పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. రానున్న రోజుల్లో జరగనున్న కీలక రాజకీయ పరిణామాల నేపథ్యంలో, ఈ మార్పులు దేశ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయి. కేంద్రంలో ఎన్డీఏ సర్కార్ త్వరలో కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉండడంతో ఉభయ తెలుగురాష్ట్రాల్లోనూ మార్పులు ఉండవచ్చు. ముఖ్యంగా తెలంగాణలో ఉన్న ఇద్దరిలో మార్పు ఉంటుందా అన్న చర్చకూడా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్‌కు మరో కేంద్రమంత్రి పదవి దక్కనుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే టిడిపి నుంచి ఇద్దరు, బిజెపి నుంచి ఒక్కరు కేబినేట్‌లో ఉన్నారు. ఇప్పటికే ఏపీ నుండి ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, మరో అదనపు పదవిని టీడీపీకి కేటాయించే యోచనలో బీజేపీ ఉన్నట్లు సమాచారం. ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి బలంగా ఉండటంతో, కేంద్రంలో మరిన్ని అవకాశాలు దక్కేలా చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. ఒకవేళ మూడో పదవి వస్తే, అది టీడీపీ ఖాతాలోకే వెళ్తుందా లేక జనసేనకు వెళుతుందా, లేక బిజెపికే వెళుతుండా అన్నది చూడాలి. పరిణామం రాష్ట్ర అభివృద్ధికి, కేంద్రంతో సత్సంబంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని పార్టీ నేతలు ఆశిస్తున్నారు. మరోవైపు, సామాజిక సమీకరణాలను బట్టి నిర్ణయం తీసుకుంటే పరిస్థితి మారవచ్చు. మహిళా కోటాలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేరును కూడా అధిష్టానం పరిశీలించే అవకాశం ఉంది. కొత్త వారికి అవకాశం ఇస్తారా లేదా అనుభవజ్ఞుల వైపు మొగ్గు చూపుతారా అనేది వేచి చూడాలి. బిజెపికే ఇస్తే మహిళా ఎంపి పురంధేశ్వరికి ఛాన్స్ దక్కవచ్చని అనుకుంటున్నారు. ఒకవేళ ప్రాంతీయ సమతుల్యత పాటిస్తే, ఉత్తరాంధ్ర లేదా రాయలసీమ ప్రాంతాలకు ప్రాధాన్యత పెరిగే ఛాన్స్ ఉంది. మంత్రి పదవి దక్కితే ఏపీకి కేంద్ర నిధులు, ప్రాజెక్టుల విషయంలో మరిన్ని ప్రయోజనాలు చేకూరతాయని పార్టీ భావిస్తోంది. మొత్తంగా ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు, మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లుల వ్యవహారంతో పాటు మంత్రివర్గ విస్తరణ అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. రానున్న రోజుల్లో దీనిపై స్పష్టత రానుంది. బిజెపి వ్యూహం ఎలా ఉందన్నది కూడా తెలియనుంది.



## కట్టహారి జాతకం

బౌద్ధ జాతక గాథ ( శ్లోకం)
"మహారాజా! నేను మీ కుమారుడినే;
సత్యాన్ని విడిచిపెట్టవద్దు.
తండ్రి తన సంతానాన్ని అంగీకరించడం ధర్మం."
"సత్యాన్ని దాచినా అది నశించదు; అసత్యం చెప్పినా అది సత్యం కాదు."

అట్టకథ ...( అర్ధ వివరణ కథ)

ఒకప్పుడు వారణాసి రాజుకు అడవిలో కట్టెలు ఏరుకునే ఒక యువతితో పరిచయం ఏర్పడింది. కొంతకాలం కలిసి జీవించిన తర్వాత రాజు ఆమెకు ఒక ఉంగరాన్ని ఇచ్చి ఇలా అన్నాడు:

"నీకు కుమారుడు పుడితే, ఈ ఉంగరాన్ని చూపిస్తూ రాజభవనానికి రావచ్చు "

కొంతకాలానికి ఆమెకు కుమారుడు జన్మించాడు. బాలుడు కొంచెం పెద్దవాడైన తరువాత తల్లి అతన్ని తీసుకుని రాజు వద్దకు వెళ్లింది.

కానీ సభలో రాజు ఆమెను గుర్తించినా, ప్రజల ముందు ఒప్పుకోవడానికి సంకోచించాడు.

"ఈ బాలుడు నా కుమారుడు కాదు" అని నిరాకరించాడు.

అప్పుడు ఆ తల్లి ధైర్యంగా నిజాన్ని చెప్పింది. ఉంగరాన్ని కూడా చూపించింది. అయినప్పటికీ రాజు ఒప్పుకోలేదు.

అప్పుడు బాలుడు స్వయంగా రాజును ఉద్దేశించి ఇలా అన్నాడు:

"మహారాజా! నేను మీ కుమారుడినే."

బాలుడి నిజాయితీ, ధైర్యం, తల్లి చెప్పిన సత్యం చూసి రాజు తన తప్పును గ్రహించాడు. వారిద్దరినీ గౌరవంగా రాజభవనంలోకి ఆహ్వానించి, బాలుడిని తన కుమారుడిగా అంగీకరించాడు.

గాథ (భావం)
"మహారాజా! నేను మీ కుమారుడినే;
సత్యాన్ని విడిచిపెట్టవద్దు.
తండ్రి తన సంతానాన్ని అంగీకరించడం ధర్మం."
ఈ జాతకం బోధించే సందేశం
సత్యం చివరికి గెలుస్తుంది.
జన్మ లేదా వంశం కంటే నిజాయితీ, ధర్మం గొప్పవి.
అధికారం ఉన్నవారు కూడా సత్యం ముందు తలవంచాలి.
మహాభారతం కంటే ముందే జాతక కథలు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయి.

# తెలిసీ తప్పుచేస్తే సుస్థిర భవిష్యత్తు అంధకారం

నేడు ప్రపంచమంత ప్లాస్టిక్‌మయం అయ్యింది. ప్లాస్టిక్ కనబడని గృహం లేదు, వాడని మనిషి లేడు. ఎక్కడ చూసినా ఏమున్నదా గర్వకారణం, సర్వం గరళ ప్లాస్టిక్ బ్యాగుల బూతమే. వాడడానికి సౌకర్యంగా, మన్నిక కలిగిన గుణాలు ప్లాస్టిక్స్ స్వంతం. చెవులను శుభ్రం చేసుకునే ఇయర్ బడ్ నుంచి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, పాలు/నూనె/ద్రవాల ప్యాకెట్లు, వాటర్ పాటిల్స్, పానీయాలు తాగే స్ట్రాలు, వంటింటి సరుకులు నిల్వ చేసే డబ్బాలు, కుర్చీలు, పలు రకాల పర్నీచర్లు, పిల్లల ఆట బొమ్మల వరకు ఎక్కడ చూసినా, ఏ దుకాణానికి వెళ్లినా సర్వం ప్లాస్టిక్ వస్తువులు లేదా ప్యాకేజ్‌లు కనిపిస్తున్నాయి.




నాడు కర్రకు ప్రత్యామ్నాయంగా, వరప్రసాదంగా 1930ల్లో కనుగొనబడి, 1970-1980లో వాడకం మొదలైన ప్లాస్టిక్ ఉత్పత్తులు నేడు సముద్ర జలాలు, సాగు నేలలను సహితం విషతుల్యం చేసే దుస్థితి వరకు ప్లాస్టిక్ బూతం చేరింది. వాడి పడేసిన ప్లాస్టిక్ ఉత్పత్తులు జీవ విచ్చిన్నం కావడానికి 100 నుంచి 1000 ఏండ్లు పడుతున్నది. రసాయనశాస్త్ర పరంగా చిన్న చిన్న అణువు అనేకం రసాయన చర్యల ద్వారా కలిసి అతి పెద్ద శృంఖలాలు ఏర్పడి, ప్లాస్టిక్ బృహదణువులుగా లేదా పాలిమర్స్‌గా పిలువబడతాయి. పాలిథీన్ కవర్స్, పివిసి పైప్స్ లాంటి ప్రధాన ప్లాస్టిక్ ఉత్పత్తుల గూర్చి మనకు తెలుసు.

### అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినం-2026 :

ఒక నాడు షాపుల్లో పర్యావరణహిత పేపర్ ప్యాకింగ్ చేసే అలవాటు ఉండేది. మనం ఏ వస్తువును కొన్నా ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల్లోనే ఇంటికి తెచ్చుకుంటాం. ప్రపంచవ్యాప్తంగా సాలీనా 5 ట్రిలియన్ల ప్లాస్టిక్ బ్యాగులు తయారు చేయబడడం, నిమిషానికి 1 మిలియన్ బ్యాగులు వాడడం, ప్రతి మనిషి సగటున 25 నిమిషాలకు ఒక ప్లాస్టిక్ బ్యాగు వాడడం జరుగుతున్నది. విచ్చలవిడిగా, విచక్షణారహితంగా వాడుతున్న ప్లాస్టిక్ బ్యాగుల పర్యావరణానికి అత్యంత ప్రమాదకరమని మేల్కొనవలసిన సమయం ఆసన్నమైంది. ప్లాస్టిక్ బ్యాగుల వినియోగంతో దాదాపు ఒక లక్ష సముద్ర జంతువుల మనుగడ ప్రశ్నార్థకం అయ్యింది. ఈ ప్రమాదాన్ని గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం ప్రమాదకర ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం పట్ల అవగాహన కల్పించడానికి, వాటి దుష్ప్రభావాలను వివరించడానికి ప్రతి ఏట 03 జూలై రోజున "అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినం" పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. 2026 దినోత్సవ ఇతివృత్తంగా "సింగిల్-యూజ్ ప్లాస్టిక్స్ విముక్తి : సుస్థిరమైన భవిష్యత్తు వైపు" అనబడే అంశాన్ని తీసుకొని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ భూతాన్ని తరమడానికి ప్రపంచ దేశాలు చొరవ తీసుకోవాలని పిలుపునిస్తున్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినం వేదికగా ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని పూర్తిగా తగ్గించడం, వాటి విష ప్రభావాలను వివరించడం, వాటికి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వెతకడం, పర్యావరణ పరిరక్షణకు కంకనబద్దులు కావడం లాంటి అంశాలను అవగాహన పరుస్తారు.

### ప్లాస్టిక్ బ్యాగులు లేని పౌర సమాజ నిర్మాణం సాధ్యమా !

మన ఇంట్లో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించుకోవడం, ప్లాస్టిక్ కవర్స్‌కు బదులుగా పేపర్ లేదా క్లాత్ బ్యాగులు వాడడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించడం, తప్పనిసరి అయినపుడు ఒక్క ప్లాస్టిక్ బ్యాగును తిరిగి పలు మార్లు వాడడం, ప్లాస్టిక్ బ్యాగులు లేని మార్కెటింగ్ రోజులను తిరిగి పొందడం, సహజ ఉత్పత్తులతో బ్యాగులను తయారు చేసుకొని వాడడం లాంటి చర్యలకు పూనుకోవలసిన సమయం ఆసన్నమైంది. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే మైక్రో ప్లాస్టిక్ అవశేషాలు మానవ శరీరంలోకి చేరి తీవ్ర అనారోగ్యాలకు కారణం కావడం, సకల జీవ కోటి మనుగడ ప్రశ్నార్థకం కావడం జరుగుతుంది. నేడు ప్లాస్టిక్ వ్యర్థాలు భూగ్రహానికి శాపాలుగా మారుతున్నాయి. సారవంతమైన నేలల్ని, సముద్ర నదీ జలాలను ప్లాస్టిక్ బ్యాగులు కలుషితం చేస్తున్నాయి. అన్నీ తెలిసిన నరుడు నరకానికి నిచ్చెనలు వేస్తున్నాడు. తను ప్రమాదంలో పడడమే కాకుండా సకల జీవరాశులను కూడా ప్రమాదంలోకి నెడుతున్నాడు నేటి డిజిటల్ యుగపు మానవుడు. అందుకే తక్షణమే ప్లాస్టిక్ బ్యాగు రహిత సమాజ స్థాపనకు ప్రతినబూనుదాం, మన రేపటి ఆరోగ్యాలను మనమే కాపాడుకుందాం.

రచయితలకు ఆహ్వానం!

సమాజాన్ని మేల్కొల్పుదామా..
యువతకు మార్గం చూపుదామా..
విద్యార్థులకు మార్గదర్శనం చేద్దామా..
న్యాయ, వైద్య సలహాలు చెబుదామా..
వ్యాపార మెలకువలు నేర్పుదామా..
మీ జ్ఞానాన్ని పంచే ఆలోచనతో ఉన్నారా..

అయితే, మీ రచనలకు పదును పెట్టండి..
మీ అభిప్రాయాలను రాతగా మార్చండి..
'ప్రజావాణి' వేదికగా ప్రజలకు దగ్గరవ్వండి..
నేటి 'ఈవార్తలు' పత్రికతో మమేకమవ్వండి..
కథలు, కవితలు, వ్యాసాలు ఏవైనా..
మీ సొంత సమాచారం.. మీ బైలైన్‌తో..!



పంపాల్సిన చిరునామా:
మెయిల్: contact@evarthalu.com
వాట్సాప్ నంబర్: 9440455811

This newspaper is Owned and Published by **BOMMAKANTI SHRAVAN KUMAR** from H.No.4-36, Balwanthapoor, Mallial, Jagitial District, Telangana, 505452, Phone Number: 9440455811. Edited by **BOMMAKANTI SHRAVAN KUMAR** and Printed by M/s Kakatiya Printers at #2-24-96/9, Near Sri Krishna Pharma, Laxminarayana Nagar, Ida Uppal, Medchal Malkajgiri District, Telangana, 500039. PRGI REGD No.: TGTEL/25/A1385 . Corporate Office: #1-5-431/20/4, GS Pride, Plot No.4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri District, Telangana, 500010. Landline: 040-35673004.